1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం డిసెంబర్ 22, 2024 www.navatelangana.com

స్నేహబంధాన్ని చాటి చెప్పిన మిత్రులు

రూ.25వేల ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -పెద్దవూర

చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. పదవతరగతి 1998 నాటి బ్యాచ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుం రామలింగయ్య మృతి చెందారు. శనివారం స్నేహితుని మిత్రుని చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామలింగయ్య గోవిందరాజు , కృష్ణయ్య, రెబెల్లి రాజు ,తిరుమల్ శివశంకర్, రవి, శ్రవణ్, నగేశ్ పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం'

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం రకరకాల వంటచేసి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సులోచన ప్రభాకర్ రెడ్డి ,విజయలక్ష్మి,మొక్క పరుశు రాం ,లక్ష్మి విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పైసలిస్తేనే... మీటర్లు..!





- రైతుల నుంచి బలవంతపు వసూళ్లు..!!
- పెండింగ్ లో 4,072 దరఖాస్తులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఇబ్బందులో అన్నదాతలు

అవినీతికి అంతం లేకుండా పోతుంది... ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు అవినీతికి ఆజ్యం పోసి అందిన కాడికి దండుకుంటున్నారు. ఈ శాఖ ఆ శాఖ అని తేడా లేకుండా అన్ని ప్రభుత్వ శాఖలలో అవినీతి రాజ్యమేలుతుంది. పైసలిస్తేనే పనిచేస్తామని స్థాయికి చేరిపోయింది. రైతులకు ఉపయోగపడే విద్యుత్ మీటర్ల మంజూరులో అవినీతి రోజు రోజుకు పెరిగిపోతుంది. పైసలిస్తేనే మీటర్ మంజూరు చేసే స్థాయికి చేరిపోయింది.

నవతెలంగాణ -మిర్యాలగూడ

ప్రజలకు సేవలు అందించేందుకు గాను ప్రభుత్వం ఉద్యోగిగా గుర్తించి వారికి ప్రతినెల లక్షల రూపాయల జీతాలు అందిస్తుంది. జీతాలు తీసుకుంటూనే అక్రమ మార్గాన లంచాల రూపంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇందులో ప్రజలకు ఎంతో అవసరమైన విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది. నిబంధనల ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ లంచం ఇవ్వనిదే పని జరగకపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల తీరు పట్ల అన్ని వర్గాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయ అవసరాలకు గాను రైతులకు ఉపయోగపడే విద్యుత్ మీటర్ల మంజూరులో అవినీతి రోజు రోజుకు పెరిగిపోతుంది. పైసలిస్తేనే మీటర్ మంజూరు చేసే స్థాయికి చేరిపోయింది. పైసలు ఇవ్వని పక్షంలో మీటర్లు మంజూరు కాక కార్యాలయంలోనే వేలాది మీటర్లు మంజూరుకు నోచుకోకుండా మూలుగుతున్నాయి.

పెండింగ్ లో 4,072 దరఖాస్తులు

విద్యుత్ శాఖ మిర్యాలగూడ డివిజన్లో వ్యవసాయ విద్యుత్ మీటర్లు కోసం 4072 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ శాఖ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ పట్టణం ఒకటి, మిర్యాలగూడ పట్టణం రెండు, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, అడవిదేవులపల్లి, మాడుగులపల్లి దామరచర్ల మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో ఇప్పటివరకు వ్యవసాయ మీటర్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోగా అందులో 4072 దరఖాస్తులు గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్నాయి. ఇందులో ఎస్టిమేషన్ దశలోనే 933 దరఖాస్తులు, పేమెంట్ చెల్లింపులో 912 దరఖాస్తులు, వర్క్ ఆర్డర్ ఇవ్వడంలో 2034 దరఖాస్తులు, మీటర్ మంజూరు చేయడంలో 193 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఇందులో ఎస్టిమేషన్ దశలో అత్యధికంగా త్రిపురారం మండలంలో 273 దరఖాస్తుల పెండింగ్ ఉండగా అత్యల్పంగా మిర్యాలగూడ టూ టౌన్ లో రెండు దరఖాస్తులు ఎస్టిమేషన్ దశలో పెండింగ్‌లో ఉన్నాయి. వర్క్ ఆర్డర్ ఇవ్వడంలో మిర్యాలగూడ మండలంలో అత్యధికంగా 630 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండవ స్థానంలో త్రిపురారం మండలం 426 దరఖాస్తులుండగా ,మూడవ స్థానంలో మాడుగుల పల్లి మండలం 330 దరఖాస్తులలో ఉంది. ఆ తర్వాత వేములపల్లి మండలం 284 దరఖాస్తులు ,దామరచర్ల 226 దరఖాస్తులు ,అడవిదేవులపల్లి 124 దరఖాస్తులు ఉన్నాయి. ఆ తర్వాత మిర్యాలగూడ వన్ టౌన్‌లో పది దరఖాస్తులు టూ టౌన్ నాలుగు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

మీటర్ మంజూరుకు పదివేలు ఇవ్వాల్సిందే...?

వ్యవసాయ మీటరు మంజూరు కావాలంటే వ్యవసాయ అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. ఒక్క మీటరుకు పదివేలకు తగ్గకుండా వసూలు చేస్తుండడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైసలిస్తేనే వర్క్ ఆర్డర్ రిలీజ్ చేయడం ఆ తర్వాత మీటర్ మంజూరు చేయడం వంటి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా విద్యుత్ ఏఈని కలవాలని నిబంధన పెట్టారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికారులు పరిశీలించే అవకాశం ఉన్నప్పటికీ ఏఈ కలవాలనే నిబంధనలు పెట్టి వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. పైసలు ఇవ్వని కారణంగా వేలాది దరఖాస్తులు వర్క్ ఆర్డర్ ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచినట్టు ఆరోపణలు ఉన్నాయి. అందులో ప్రధానంగా మిర్యాలగూడ మండలంలో 630 దరఖాస్తులు పెండింగ్ ఉండడం పట్ల ఆ అధికారి అవినీతికి అద్దం పడుతుంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల కావడంతో ఆ నీటితోనే రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు. దీంతో వ్యవసాయ మీటర్లు అంతగా అవసరం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో మీటర్లు మంజూరు కోసం రైతులు అధికారిని కలవలేకపోతున్నారని, అందుకే వందలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు మాటలను కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

అలాంటిదేమీ లేదు

వ్యవసాయ విద్యుత్ మీటర్ల మంజూరులో అవినీతి జరుగుతున్న విషయంపై డివిజన్ కు చెందిన ఇద్దరు ఏడీఈ లను వివరణ కోరగా అలాంటిదేమీ లేదని చెప్పారు. మెటీరియల్ లేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మీటర్ మంజూరుకు డబ్బులు డిమాండ్ చేయడం విషయం మా దృష్టికి రాలేదు.

ఏడీఈలు రవికుమార్, రవీంద్రారెడ్డి



సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- చిట్యాల

నల్లగొండ జిల్లా సాగు, తాగు నీరు సమస్యలు పరిష్కరించాలంటే ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లంల (ఉదయసముద్రం) వంటి నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చిట్యాల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఎక్కువగా ఉందని చెప్పారు.ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయటంలో గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యాన్ని రేవంత్ రెడ్డి సర్కారు చేయకుండా తగిన బడ్జెట్ కెటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.డిండి ప్రాజెక్టుకు డి పి ఆర్ విషయం లో మరియు ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రభుత్వం స్పష్టతను తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు పామును గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి,అరూరి శ్రీను, సుధాకర్ రెడ్డి, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని కా, మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన ఆ పార్టీ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండ్ల కోసం నిర్వహించే సర్వే ప్రకారం గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని కోరారు. సొంత స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మంత్రి, శాసనసభ్యుల , అధికార పార్టీ నాయకుల జోక్యం కాకుండా కలెక్టర్, అధికారుల సమక్షంలో జరిపిస్తే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు.అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ పామును గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహ,లడే రాములు, ఐతరాజు యాదయ్య, వెంకన్న, రాములు, నరేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సైబర్, పీడీఎస్ దందాలపై ఉక్కు పాదం

- శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట నిఘా- హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ



నవతెలంగాణ-మిర్యాలగూడ

సైబర్ ,గంజాయి, పీడీఎస్, ఇసుక దందాలపై ఉక్కు పాదం మోపి శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ అన్నారు. శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడేళ్లుగా నేరాలు పెరుగుతున్నాయని, ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, నేరాల అదుపు కోసం పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మిర్యాలగూడ రూరల్ ఎస్‌హెచ్‌వోలో సీఐ స్థాయి పెంచే విధంగా అధికారులకు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రేషన్ బియ్యం, ఇసుక, గంజాయి, సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల పరిధిలో 24 బార్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆంధ్రా నుంచి దళారులు కొంతమంది ఫాం-10 ద్వారా మార్కెట్ సెస్ చెల్లించి ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ ప్రాంతానికి తీసుకొచ్చి ఐకేపీలో విక్రయించి రూ.500 బోనస్ కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వీటిని అరికట్టేందుకు 24 చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశామన్నారు.

మిర్యాలగూడ ప్రాంతం నుంచి పీడీఎస్ రైస్ ఆంధ్రాకు తరలివెళ్తున్నట్లుగా సమాచారం ఉందని దీనిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పీడీఎస్ బియ్యం దందా నిర్వహించే వారిపై సాక్షాధారాలు సేకరించి పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక తవ్వకాల వల్ల భూగర్భజలాలు ఇంకిపోతున్నాయని అక్రమ ఇసుక రవాణాదారులపై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. గత మూడేండ్లుగా గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల 80శాతం వరకు గంజాయి రవాణా తగ్గినట్లు పేర్కొన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఏమాత్రం అలజడి సృష్టించినా, గొడవలకు దిగినా తీవ్ర పరిణామాలు తప్పవన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా ముందుగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు వీరబాబు, కరుణాకర్, ఎస్ఐలు లోకేష్, కృష్ణయ్య, హరికృష్ణ, శేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రెండు స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లా ,పీఏ పల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న (2) స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న పీఏ పల్లి మండలం లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.అలాగే అభ్యర్థులు జనరల్ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు ఇందుకు అర్హులని,పోస్టుల భర్తీ లో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మండల ప్రత్యేక అధికారి ,ఆర్డిఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, ఎంపికైన అభ్యర్థులు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నెలకు 19500 వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని , పి ఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్వార్టర్స్ లోనే నివాసం ఉండాల్సి ఉంటుందని తెలిపారు. పై నిబంధనలకు కట్టుబడి పని చేసేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు స్టాఫ్ నర్స్ పోస్టులకు ఈ నెల 31 లోగా పి ఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు : డబ్బికార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యల పై ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఎం కార్యలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ముందు 6 గ్యారంటీ ఇచ్చిందని ఇందులో ఒక్కటి తప్పా మిగిలిన గ్యారంటీలు, హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని కానీ హామీలు అమలు కాకా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు లేక, రేషన్ కార్డులు అందక, పెన్షన్ పెరగక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ముఖ్యంగా రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు.ప్రభుత్వం హామీలు అమలు కోసం దృష్టి సారించాలన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు జరగక పోవడంతో పట్టణం అస్తవ్యస్తంగా మారిందన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధం కావాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా కమిట్ సభ్యులు రాగిరెడ్డి మంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మృతికి పలువురి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మండలం నరసింహపురం గ్రామానికి చెందిన చిట్టిమల్ల గణేష్ అనే యువకుడు నల్గొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేరువేరుగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో పైల్ల పార్వతమ్మ అంతటి పార్వతమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు పరామర్శించి అండగా ఉంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గొడ్డేటి సైదులు, బొల్లెద్దు లక్ష్మయ్య, పెరుమాళ్ళ నాగయ్య కందికంటి పిచ్చయ్య, పూల శ్రీకాంత్, నకిరేకంటి అంజయ్య తదితరులు ఉన్నారు.



డాన్ బోస్కో కళాశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

నవతెలంగాణ - చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో క్రిస్టమస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్టమస్ పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పండగ ప్రేమకు ప్రతిరూపం అని ప్రపంచంలో ప్రేమ మాత్రమే శాశ్వతం అని యేసు ప్రభువు తన జననం తో ప్రపంచానికి ప్రేమను పంచాడని కొనియాడారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి మాట్లాడుతూ ప్రపంచం అంతటా జరుపుకొనే అతిపెద్ద పండగ ఇది అని క్రీస్తు జననం తో మనమంతా క్రీస్తు శకాన్ని పాటిస్తున్నామని ఈ పండగ తెలుగు ప్రజలందరికీ ఆనందాన్ని సంతోషాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రిబ్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

మర్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

స్థానిక మర్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు..ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ బాల శౌరిముత్తు. ప్రిన్సిపాల్ కల్పనా సిస్టర్. జస్సింత సిస్టర్. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ -మునుగోడు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి, భారత రాజ్యాంగం మీద పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, బే షరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు అన్నారు . శనివారం మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, రైతు, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యానర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్‌షా పార్లమెంటులో అంబేద్కర్ పేరు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్ గా మారిందని దేవుడు పేరును తలచుకుంటే స్వర్గం ఏడు రేట్లు గ్యారెంటీ అని కించపరిచే విధంగా మాట్లాడారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్యం కోసం అంబేద్కర్ వారసులంగా అంబేద్కర్ వారసత్వాన్ని కాపాడుకోవడానికి ప్రజా సంఘాలుగా ముందుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యాసరని శ్రీను, చిక్కుల నరసింహ, వేముల లింగస్వామి, కెవిపిఎస్ వంటపాక అయోధ్య, భావన నిర్మాణ కార్మిక వెంకట్రావు, ఎర్ర మహేందర్, జీపి వర్కర్స్బొద్దమ్మ, అందాలు, ఇందిరమ్మ మిడ్డే మిల్ గంగుల దమయంతి, అలివేలు, మల్లమ్మ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రజక, వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు మాజీవైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్ షా మాటలు అమిత్ షా అహంకారాన్ని తేటతెల్లం చేస్తున్నాయన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, ప్రజానాట్య మండల జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, సిఐటియు మండల కార్యదర్శి బుల్లెద్దు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, అర్థం శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల :చిట్యాల మండల కేంద్రంలో ఐక్య కార్యచరణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో శనివారం మహనీయుల విగ్రహాల వద్ద నల్ల జెండాలు, పోస్టర్లతో నిరసన



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యను వెంటనే వెనక్కు తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, పానుగుల అచ్చాలు ,కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పోకల అశోక్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, ఉప్పలపల్లి నగేష్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాదే ఎల్లేష్, పంతంగి వెంకన్న, పల్లపు వెంకన్న, మైనార్టీ నాయకులు ఎండి గౌస్, ఇలియాజ్, ముబీన్ తదితర్లు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-చింతలపాలెం



పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో కలిసనట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని వారి నివాసంలో మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కలసి, చింతలపాలెం మండలం కిష్టపట్టె ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, మండల కేంద్రం నుండి కిష్టాపురం ఆర్అండ్ఆర్ సెంటర్ వరకు బీటి డబల్ రోడ్, ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం గురించి చర్చించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఇంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జానీమియ, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- షీ టీం ఎస్సై నీలిమ

నవతెలంగాణ-సూర్యాపేట



రూపాయి ఖర్చు లేకుండా రోజుకు ఒక గంట యోగా ధ్యానంపై దృష్టి పెడితే ఆనందకరమైన సంపూర్ణ జీవితం లభిస్తుందని .షీ టీం ఎస్సై నీలిమ తెలిపారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సాహితీ హై స్కూల్‌లో నిర్వహించిన జ్ఞానవిద్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలోని కొంతమంది వ్యక్తుల వేర్వేరు కారణాల వలన జీవన విలువలు ధ్వంసమై మానవ సంబంధాలు, నైతిక జీవన విధానాలు దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ధ్యాన గురువులు పాటి మహేందర్ రెడ్డి చే జ్ఞానవిద్యపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగ,ధ్యానం వలన డ్రగ్స్ కు, మద్యం మత్తు పానీయాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితి హై స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రాంగి కాళిదాసు, షేక్ యూసుఫ్, యలగందుల రామకృష్ణ, పాటి సంధ్య, మద్ది వినయ్ రెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలు బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా తిరస్కార స్వరంతో మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు .తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందుత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అమిత్‌షా, బిజెపి వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు , ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని చేసే వరకు సీపీఐ(ఎం) ఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానం, యోగా

- అదనపు ఎస్పీ అదనపల్లి నాగేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట



సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి వీలైనప్పుడు ధ్యానం యోగా లాంటి కార్యక్రమాలు చేయాలని అదనపు యస్పీ అదనపల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందికి నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కూడా కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్ర శిక్షకులు 250 మంది సిబ్బంది తో ధ్యానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ నరసింహ చారి, పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు ఎస్సైలు, ఏ.ఆర్ సిబ్బంది,యస్.బి,డి.సి.ఆర్.బి , షీ టీమ్స్, పట్టణ, రూరల్, చివ్వెంల,పెన్పహాడ్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగు నీటి కోసం రైతుల ఎదురుచూపులు

నవతెలంగాణ-మునగాల



శ్రీరాంసాగర్ రెండవ దశ నీటి విడుదల కోసం మండల రైతులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు నీటి విడుదలపై ఏలాంటి ప్రకటన లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో వరి పంటలు సాగు చేసేందుకు రైతులు నార్లు పోసుకొని సిద్ధంగా ఉన్నారు.అసలు నీటి విడుదల వుంటుందా లేదా అనే అనుమానాలు రైతులను వెంటాడుతున్నాయి. ఎస్సారెస్పీ రెండవ దశ కాల్వకు బయ్యన్నవాగు రిజర్వాయర్ నుంచి సూర్యాపేట జిల్లాకు నీరు చేరుకుంటుంది.ముందుగా తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి, వెలిశాల, గ్రామం వద్ద వున్న69 డీబీఎం ద్వారా తుంగతుర్తి, మద్దిరాల, నూతన్‌కల్ మం డలాలకు,అక్కడి నుంచి 70 డీబీఎం ద్వారా నాగారం.అక్కడి నుండి 71డిబిఎం ద్వారా నాగారం,అర్వపల్లి మండలాలతో పాటు సూ ర్యాపేట నియోజక వర్గంలో ఆత్మకూర్ (ఎస్) చివ్వెంల, పెన్‌పహాడ్, కోదాడ నియోజక వర్గంలో మునగాల,మోతె,నడిగూడెం మండలాలకు నీరందుతుంది. ఈ ప్రాంత రైతులకు 2018నుంచి సాగు నీరు అందుబాటులోకి రావడంతో జిల్లాలో 2లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది.దీంతో వేరుశనగ, పత్తి,మిర్చి,పెసర,కంది పంటలు సాగయ్యే భూములను వరి పంటను సాగు చేసుకునేందుకు మె ట్ట భూములను అచ్చుకట్టి మాగాణులుగా మార్చుకున్నారు. ఏడాదికాలంగా నీటి విడుదలలో జాప్యం చోటు చేసుకోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు ఖర్చు చేసి విత్తనాలు తె చ్చుకున్నారు.నార్లు పోసుకొని నీటి కోసం పడిగాపులు కాస్తున్నారు.మరి కొంతమంది రైతులు ఎరువులను కూడా సిద్ధం చేసుకున్నారు.మండలంలోని నేలమర్రి, మాధవరం, తదితర గ్రామాల రైతులు బావులు బోర్ల కింద నాట్లు వేస్తున్నారు. శ్రీరాంసాగర్ నీరు విడుదల చేస్తే భూగర్భజలాలు మెరుగు పడతాయని ఆశ పడుతున్నారు.కాల్వకు నీటిని విడుదల చేసి తమ భూములకు సాగు నీరందించాలని రైతులు కోరుతున్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

నవతెలంగాణ-తిరుమలగిరి

డీఏపీ, యూరియా ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయి స్తే చట్టరీత్యా చర్యలు తప్ప వని వ్యవసాయ అధికారి నా గే శ్వ ర రా వు అన్నారు. శనివారం మం డల కేంద్రం లోని పలువురి



ఎరువుల షాపులను తనిఖీ చేసి డిఏపి స్టాకును పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ డీలర్స్ ఎవరైనా డీఏపీని ఎంఆర్పి కంటే అదిక దరల కు విక్రయించడం జరిగితే వారిపై ఫెర్టిలైజర్ యాక్ట్ 1985 ప్రకారంచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతుల కు డీలర్స్ ఎవరైనా డిఏపి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర చెప్పినట్లయితే మండల వ్యవసాయ అధికారి కి సంప్రదించాల్సిందిగా కోరడం జరిగింది.అలాగే డి ఎ పి తో పాటు వేరే ఇతర ఎరువులు లింకు పెట్టినట్లయితే మండల వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు పట్టాలు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు ఇండ్లను కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్లారి గోవిందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 804 మంది లబ్దిదారులకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టాలు ఇచ్చారని కానీ నేటికీ కూడా ఇళ్లను కేటాయించకపోవడంతో లబ్దిదారులు సంవత్సర కాలం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు వచ్చిందన్న సంతోషం పేదల్లో కనపడటం లేదని పేర్కొన్నారు. గతంలో జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నారని నేడు ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని ఆయన వెంటనే కలగజేసుకొని పేదలందరికీ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని పట్టాలు ఇచ్చిన పేదలకు ఇండ్లు కేటాయించాలన్నారు. గత సంవత్సర కాలంగా ఇండ్లు కేటాయించకపోవడంతో ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలలో పనులు పూర్తి కాలేదని కొన్ని పనులు పూర్తి అయిన మొత్తం ధ్వంసం చేయబడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి ఇళ్లను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి లబ్దిదారులకు కేటాయించాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, మామిడి సుందరయ్య, గంగపురి శశిరేఖ, పిట్టల రాణి, వట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, నాయకురాలు బిక్షమమ్మ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని ఉమ్మడి బిల్యానాయక్ తండాకు చెందిన జెండా రాములుతండా సృష్టికర్త బానోతు రాములు మృతి బాధాకరమని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు భూక్యా మంజీనాయక్ అన్నారు.శనివారం మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ధరావత్ నవీన్‌నాయక్, ఒంటిపులి శ్రీను,బానోతు భాస్కర్‌నాయక్, బానోతు తులసిరామ్‌నాయక్,మాగం నర్సింహారావు, సపావత్ సుమన్‌నాయక్,, మాలోతు శ్రీనునాయక్, కుక్కల వెంకన్న,ధరావత్ బాలునాయక్, బానోతు ఉన్నా, బానోతు కోట, బానోతు బాలు, బానోతు భీకు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పుష్పయాగం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం కన్నుల పండుగగా పుష్పయాగం జరిగింది శ్రీకృష్ణ గోదా రామానుజ అష్టోత్త రాలను అర్చకులు వేదయుక్తంగా గానం చేశారు టిటిడి ఆల్వార్ దివ్య ప్రబంధం ప్రాజెక్టు వారి సారథ్యంలో ముదుంబా దామోదరచార్యులు తిరుప్పావై పాశురం ప్రవచించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి వంకాయల పద్మ వరగాని శైలజ పెండ్యాల ఉమా వాస ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీరామ్

నవతెలంగాణ-చింతలపాలెం



లాంగ్‌జంప్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు భూక్యా శ్రీరామ్ ఎంపికయ్యారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఎం కప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్‌జంప్ మొదటి బ హుమతి సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలి పారు. మండలకేంద్రానికి చెందిన భూక్యా శ్రీరామ్‌కు జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు,గ్రామ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. ఈనెల 30వ తారీకు నుండి జనవరి రెండో తారీకు వరకు హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో కూడా విజయం సాధించాలని కోరారు.

పాఠశాలకు ఇనుప రేఖ బహూకరణ

నవతెలంగాణ-చిలుకూరు

చిన్నతనం నుండి చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో మంత్రి ప్రగడ అనూష ఇనుపరేఖను పాఠశాలకు బహూకరించారని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చిలుకూరు మండలకేంద్రానికి చెందిన మంత్రి ప్రగడఅనూష ఈ మధ్యకాలంలో టీచర్ పోస్టుకు హర్వత సాధించడంతో పాఠశాలకు రూ. 3000 గల రేఖను బహూకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నతనం నుండి అనూష ఈ పాఠశాలలో చదువుకొని ఉద్యోగం రావడంతో పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో తన తాత పేరు మంత్రి ప్రగడ జగన్మోహన్‌రావు పేర బహూకరించామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ లక్ష్మణరావు,ఎడవల్లి పుల్లారావు, ఎస్‌కె.సొందుమియా, గంగిరెడ్డి నాగిరెడ్డి, కాలా తిరిపి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ నూతన జిల్లా కమిటీ



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా లోని రవాణా రంగం లో పని చేస్తున్న లారీ, ఆటో, ట్రాక్టర్, కార్, గూడ్స్ లారీ, ప్రయివేట్ స్కూల్ బస్, ఆర్టీసీ హైర్ బస్ కార్మికుల జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఎస్. యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్.యాదగిరి, ఉపాధ్యక్షులుగా వి. సాయికుమార్, జి.ఉపేందర్, వి.సైదయ్య, యస్ రామ్మూర్తి, కార్యదర్శిగా ఎం. రాంబాబు, సహాయ కార్యదర్శులు గా బి. స్వరాజ్యం, వి. యర్రయ్య, జి. వేలాద్రి, పి.వెంకన్న, కోశాధికారిగా జె. కిషోర్ కుమార్, కమిటీ సభ్యులుగా యస్. కే. గౌస్ బాబా, యన్ శేఖర్, ఎ. రవి, యన్. అబ్బులు, వి. వీరస్వామి, పి. అంజయ్య, వై. సైదులు, కే. ఈదయ్య యస్. కే. నాగులు, బి.నాగరాజు, బి. చిరంజీవి,ఈ. రమేష్, యస్‌కే. మొయిన్ పాషా లు ఎన్నికయ్యారు.

ప్రజల మనోభావాలను గాయపరిచిన అమిత్ షా

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేసి దేశప్రజల మనోభావాలను గాయపరచాడని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ బీజేపీ మొదటినుండి రాజ్యాంగాన్ని మార్చాలని,మనువాద లక్షణాలతో కూడిన రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తోందన్నారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు దేవదానం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిబ్రహ్మం,వట్టేపు సైదులు,రూరల్ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మ కొమ్మయోన,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,ఎలక సోమయ్య గౌడ్,పాశం వెంకట నారాయణ,జక్కుల వెంకటేశ్వర్లు, శీలం సాంబయ్య,శీలం వెంకన్న,పాశం వీరబాబు, నకినబోయినశంభయ్య,దుగ్గి వేణు, పంగా వెంకటి,ముసిని శంభయ్య, ఇంటి తిరపయ్య,కిషోర్ కుమార్, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

నవతెలంగాణ-చివ్వెంల



వృత్తిలో ప్రమాదాలు నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం కిట్లు ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గీత కార్మికుల కుటుంబాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ 5 నెలల కాలంలో సూర్యాపేట జిల్లాకి 785 మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారని, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గలకు 385 మందికే ఇచ్చారని చెప్పారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గలకు ఇంకా పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 30100 మంది ఉన్నారని సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారు మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేసినట్లయితే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి ఉంటుందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పర్యటక కేంద్రమైన సద్దలచెరువు కట్టపై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గీత కార్మికుల పెన్షన్ భర్త చనిపోయిన నెలలోపు భార్యకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు జైరిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, బట్టిపల్లి నాగ మల్లయ్య, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు పెద్ది వెంకన్న, తందారపల్లి వీరయ్య, మోదాల లింగయ్య, ఆల్దాస్ శ్యామ్, కన్నం కృష్ణయ్య, సుధగాని లింగయ్య, వల్లందాస్ కోటయ్య, శిగ యాదయ్య పుట్ట చంద్రయ్య, సురభి సతీష్ బాదిని రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయి

- టీపీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



వంటి పూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీషులు తప్పక ఉంటాయని టీపీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక శభరి నగర్ లో ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తంల ఆధ్వర్యంలో జరిగిన పడి పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో దీపారాధన చేసి పూజలు చేస్తే స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రతి ఫలం పొందుతారని తెలిపారు.నిష్టతో పూజలు చేసి, ఎల్లవేళలా స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి పడి పూజ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి గత 37 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, నర్సయ్య, వెంపటి పురుషోత్తం లను ప్రత్యేకంగా అభినంచారు. ఆధ్యాత్మిక జీవితంతో వ్యక్తి సన్మార్గంలోకి వస్తారన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. లోకాలను కాపాడే ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పవిత్రమైన అయ్యప్పస్వామి మాలధారణకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుదని తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో లోక కల్యాణం కోసం పూజ కార్యక్రమలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అయ్యప్పస్వామి అనుగ్రహముతో ప్రజలందరు ఆయురాగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరారు.

'ఎండీఆర్'లో గణిత దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రపంచ ప్రఖ్యాత మేధావి శ్రీనివాసన్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో విద్యార్థులు గణిత దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సమక్షంలో విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులను తయారుచేసి వాటిని వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రసి ద్ధిగాంచిన గణిత మేధావులలో భారతీయ సంతతికి చెందిన శ్రీనివాసన్ రామానుజన్ ఒకరన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, వి.భగత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా గణిత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు చాలా బాగున్నాయి అని, ప్రతిభ అభినంద నీయమని పాఠశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ అన్నారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పై ఆసక్తి ఉంటే రాణింపు సులభమేనన్నారు. అన్నింటికంటే గణితమే సులభంగా నేర్చుకోవచ్చు అన్నారు ఎగ్జిబిషన్లో నమూనాలని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ముందుగా పాఠశాలలోని విద్యార్థులకు గణితం సంబంధించిన ప్రశ్నలతో పోటీ పరీక్ష ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : ఉషోదయ విద్యాలయంలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కొండలు అన్నారు. ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణితంపై ఆసక్తిని పెంచడమే లక్ష్యంగా ఉషో దయ విద్యాలయంలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని సుమారు 23 వందల ఎకరాల సీలింగ్‌లో ఉన్న భూమిని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్ ద్వారా రైతుల భూములను పట్టా చేయాలని అసెంబ్లీ సమావేశంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ కోరడం పట్ల కాంగ్రెస్ సేవదల్ నియోజకవర్గం అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు రైతులతో కలిసి ఆయన శనివారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 60ఏండ్ల నుండి సీలింగ్ భూ సమస్య గురించి ఏ శాసనసభ సభ్యుడు కూడా మాట్లాడని ఈ సమస్య పరిష్కరించమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి కోరడం పట్ల బాధిత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామానికి చెందిన దేశముఖ్ జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి దగ్గర కొనుగోలు చేసిన సాగు చేస్తూ రెవిన్యూ రికార్డులో కొంతమంది కబ్జాలో ఉండి కూడా ధరణి యాప్ ద్వారా పట్టాకు నోచుకోక రైతుబంధు రాక, భూమిపై స్వల్ప కాలిక రుణాలు పొందక అనేక ఇబ్బందులు పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న భూ భారతి యాప్ ద్వారా ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి, దరిపెల్లి వీరన్న, పగిలి అశోకొరెడ్డి, వెలిమినేటి కృష్ణ ప్రశాంత్, ఇరుకు కిరణ్ కుమార్ ,బంటు బద్రి, పల్స లింగయ్య, బోయిన మహేష్, ఎరుపుల మల్లేష్ గుండెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



అనారోగ్య కారణాలతో లేదా, ప్రమాదవశాత్తు డ్యూటీలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబంలో ఉన్నటువంటి అర్హులైన ఒకరికి ఆశా కార్యకర్తగా అవకాశం కల్పించాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూతురాజు సైదులు, యాతాకుల మధుబాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామ స్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు ప్రభుత్వంచే నిర్దేశించబడ్డ అనేక జాతీయ ప్రభుత్వ ఆరోగ్యకార్యక్రమాలను ప్రజలకు చేంవేయడంలో కీలకపాత్ర వహిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వం వెన్ను దన్నుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారికి ఆరో గ్యబీమా, ప్రమాదబీమా కల్పించాలని కోరారు, వీటితోపాటు వారు ఉద్యోగ పరంగా ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్క రించాలన్నారు. అర్హత ఉన్న ఆశాకార్యకర్తలకు ఏఎన్ఎం ఉద్యోగం ఇవ్వాలని,ఆశా కార్యకర్త చనిపోతే దహన ఖర్చులు కింద రూ.25 వేలు అందించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఆశా కార్యకర్తలలో అర్హులైన వారికి కలెక్టర్‌తో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తానని శాసన సభ్యులు నలమాద పద్మావతిరెడ్డి హామీ ఇచ్చారన్నారు.

సీఎం కప్‌కు 36 మంది విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఛీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలకు తేజ విద్యాలయ నుంచి 6 క్రీడాంశాలలో (36) మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం మండల పరిధిలోని కొమ రబండ గ్రామంలోని తేజ విద్యాలయ ఆవరణలో విద్యార్థులను అభినందిస్తూ ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి మాట్లాడారు.సంపూర్ణ విద్య లో భాగంగా చదువులో క్రీడలను భాగస్వామ్యం చేసామని. రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం నగరాల్లో జరగనున్నాయన్నారు.

జనసేన రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన సభ్యులు గంగాపురం వెంకటేశం కుటుంబానికి శనివారం రూ.5 లక్షల చెక్కును ఆ పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో అందచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ రాజలింగం, కావ్య, మునుగోడు నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి, జనసేన మండల నాయకులు మేగవత్ రాజు(బద్రి)నాయక్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి, తదితరులు ఉన్నారు.



ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని కంచనపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం హైదరాబాద్ కు చెందిన శంకర కంటి ఆస్పత్రి,శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్, జిల్లా అందత్వ నివారణ సంస్థ సురేఖ ఐ కేర్, ఆప్టికల్స్, వారి సంయుక్త ఆధ్వర్యంలో కంప్యూటర్‌లో 50 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న 10 మందికి క్యాంపు ద్వారా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్, వడ్డే బోయిన వెంకటేష్, డేగల పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యల పట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని బలవంతంగా రాష్ట్రాలకు రుద్దాలని బీజేపీ చేసే ప్రయత్నం రాష్ట్రాల అభివృద్ధిని కుంటుపడేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ హక్కులను కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మినిస్టర్‌గా ఉండి అనుచిత వాఖ్యలు చేయడం బీజేపీకి అంబేద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం బట్టబయలు అయ్యిందన్నారు.దేశంలో మనువాదసిద్ధాంతాన్ని తీసుకురావాలని సెక్యులర్ భారతదేశంగా ఉన్న దానిని మతోన్మాదదేశంగా మార్చాలని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. ప్రజలపై అనేక విధాలుగా భారాలు మోపి, రైతులను కార్మికులను మహిళలను విద్యార్థి యువజనులను మోసం చేసే విధంగా పరిపాలన సాగిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలను వ్యతిరేకిస్తూ సోమవారం మంగళవారం రెండు రోజులపాటు మండలం, గ్రామీణ స్థాయిలో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

● భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం పెద్ద అంబర్ పేటలోని క్యాంప్ కార్యా లయంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 17 మంది లబ్దిదారులకు రూ.7.17 లక్షల చెక్కులను ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదన్నారు.ఆపదలో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్‌ఆస్పత్రిలో చేరిన పేదల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామా చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్‌షాకు పరిపాలన చేసే నైతిక హక్కు లేదని, వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండలకార్యదర్శి కొల్లూరి అంజనేయులు డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో శనివారం ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం చెరుకు అనిల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహంకారపూరితమైన తిరస్కారస్వరంతో భారత దేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన గౌరవాన్ని అపహాస్యం చేయడానికి ప్రయత్నించారన్నారు. అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం శాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్,చెరుకు అనిల్, బందెల పోచయ్య, సీహెచ్.రోమన్,చీరాల ఉపేందర్ ,వంగపల్లి సాయిలు,దూడల శ్రీనివాస్, మొగిలిపేట నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన గణితానికి సంబంధించిన ప్రాజెక్ట్ అందర్ని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌డి.సయ్యద్ మాట్లాడుతూ గణిత మేధావిగా గుర్తింపు పొందిన భారతీయులు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును డిసెంబర్ 22 ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారన్నారు.రామానుజన్ చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభను కనబరిచి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలు,ఆల్జీబ్రా, అనలిటికల్ జామెట్రీ లాంటి సిద్ధాంతాలను నిరూపించి పరిష్కరించారని ముఖ్యంగా జి.ఎస్.కార్ రచించిన సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మ్యాథమెటిక్స్ అనే పుస్తకం శ్రీనివాస రామానుజన్ ప్రతిభను బయటకు తీసుకొచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూప గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఆరోగ్య సమ్మేళనాలు

నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంలో ఉన్న కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 30 వరకు మండల వ్యాప్తంగా ఊరూరా ఆరోగ్య సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు ఆ పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆపాఠశాల ఆవరణలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు ఆరోగ్య ఉద్యమం అవసరమని భావించి 'ఇంటింటా ఆరోగ్యం - దేశానికి సౌభాగ్యం'అనే నినాదంతో గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కోసం ఉపయోగపడే సైన్స్‌ఫెయిర్ పెట్టాలని నిర్ణయించామన్నారు.ఈ సైన్‌ఫెయిర్ నాలుగు రోజులపాటు నిర్వహించి ప్రతిరోజు నాలుగు గ్రామాల్లో జరుగుతాయని తెలిపారు.27న బ్రాహ్మణపల్లి, చిన్న రావులపల్లి, బట్టుగూడెం, పెదరావులపల్లి. 28న కప్రాయపల్లి,జూలూరు, రాఘవపురం, పడమటి సోమారం. 29న కొండమడుగు, నాగినేనిపల్లి, మైలారం,మేడిపల్లి. 30న పకీర్‌గూడెం, గూడూరు,జైనపల్లి,బీబీనగర్ ,గ్రామాల్లో ఆరోగ్య సమ్మేళనాలు ప్రదర్శన నిర్వహిస్తామన్నారు.అనంతరం ఆరోగ్య సమ్మేళనాల కరపత్రాన్ని పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీఎస్‌కే.రాజు, ఉపాధ్యాయులు మోహన్, సునీల్, సుధాకర్, షేక్‌బాబుఖాన్, శేఖర్‌రెడ్డి,భవాని,అపర్ణ, స్వప్న, మౌనిక పాల్గొన్నారు.

దివ్య విమాన గోపురానికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట దివ్య విమాన గోపురానికి బంగారు తాపడం పనుల నిమిత్తం ఎన్‌ఆర్‌ఐ అగ్గనూరు శివరామ కృష్ణగౌడ్, స్వప్న దంపతులు శనివారం రూ.లక్ష చెక్కును ఈఓ భాస్కరరావుకు అందజేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండకాడిపల్లి గ్రామానికి చెందిన యువజన విభాగ నాయకులు బోనాల ప్రసాద్ తండ్రి ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కిందపడి తీవ్రంగా గాయాలు కావడంతో హైదరాబాద్ నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సునీత శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు.





జన సైనికుడు కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్రతి జన సైనికుడి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గంలో 300 పైగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు. జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురంకు చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వెంకటేశం కుటుంబ సభ్యులు గంగాపురం మౌనికకు రూ.5 లక్షల బీమా చెక్కు అందించేలా కృషి చేశారు.జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ శనివారం హైదరా బాద్‌లోని కేంద్ర పార్టీ కార్యా లయంలో రూ.5లక్షల బీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్‌కుమార్,రాధ రాజలింగం, కావ్య, నియోజకవర్గ నాయకులు రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి,తొర్పునూరిలింగస్వామిగౌడ్ మెగావత్ రాజునాయక్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పైన పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్న శ్రీకాంత్ మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ డిమాండ్ చేశారు.శనివారం చౌటుప్పల్ మండలం పంతంగి డీవైఎఫ్ఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావాల్సిన స్వేచ్ఛ,మానవత్వం,సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు.మూడో సారి అధికారంలోకి బీజేపీ వచ్చినప్పటి నుండి పదేపదే రాజ్యాంగం మీద,అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని విమర్శించారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే దేశ వ్యాప్తంగా ప్రజల నిరసనలను బీజేపీ నాయకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పదేండ్లుగా అంబేద్కర్ ప్రచురణాలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.అంబేద్కర్ మీద వాళ్లకున్న అక్కసుకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ నాయకులు చిర్క సంజీవరెడ్డి,రోడ్డ యాదయ్య,నేరడి మహేష్,సిద్ధగోని శ్రీకాంత్,డీవైఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి సుక్క శ్రీకాంత్, అధ్యక్షులు రోడ్డ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బోయ సాయికిరణ్,బర్రె శశిధర్,బోయ నగేష్,సుక్క రాహుల్,నారగోని దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

ఆలేరుటౌన్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలను నిరసన తెలియజేస్తూ, ఆలేరు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కె. భాస్కర్ , జి నవీన్‌కుమార్, ఎ అఖిల్, యు పవన్, శ్రీనివాస్, నవీన్, పి.నరేష్, ఎస్.రంజిత్,జి.అశోక్, మహేష్, భానుప్రసాద్, రంజిత్, భార్గవ్, రాజేష్, సారయ్య, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...

రోడ్డు డ్యామ్‌పై ప్రవహిస్తున్న వాగు

● ప్రజలకు తప్పని ఇబ్బందులు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

నిత్యం వివిధ పనుల నిమిత్తం లప్ప నాయక్‌తండా, జంగంపల్లి, దాతరపల్లి వివిధ గ్రామాల నుండి యాదగిరిగుట్ట మండలకేంద్రానికి వెళ్లే ప్రజలు రోడ్డు డ్యామ్ పై నీరు ప్రవహిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దాతరపల్లి యాదగిరిగుట్ట లింకురోడ్డులో కొన్ని రోజులుగా ప్రవహిస్తున్న నీరుతో, రోడ్డు డ్యాంపై జలమయంగా ఉండడంతో రోడ్డు డ్యామ్‌పై ఉన్న గుంతలు కనబడక, నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.గొలుసుకట్టు చెరువులను నింపే ఉద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టులో 15వ ప్యాకేజీలో భాగంగా బస్వాపుర్ రిజర్వాయర్‌కు వెళ్లే ఓటీ-2 కెనాల్ కాల్వ నుంచి యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామం వద్ద డిస్ట్రిబ్యూటర్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. తద్వారా దాతరపల్లి గ్రామంలోని చెరువు నిండి నిత్యం అలుగు పోస్తూ మండలంలోని వివిధ గ్రామాలలోని చెరువులలోకి నీరు వెళ్తుంది. అలుగు పోస్తుండడంతో దాతరపల్లిరోడ్డులో గొల్ల గుడిసెలు గ్రామం వద్ద రోడ్డు డ్యామ్‌పై నుండి నీరు ప్రవహిస్తుంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ఘనంగా పంబ అరాట్

పూజలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ ఆధ్వర్యంలో శనివారం పంబ ఆరాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ వాడనుండి ప్రధాన రహదారుల మీదుగా భువనగిరి పెద్ద చెరువు వరకు వేషధారణలతో గిరిజననృత్యాలతో మహిళల కోలాటంతో గుర్రపు బగ్గిమీద అయ్యప్ప స్వామి విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు.కలెక్టర్ హనుమంతరావు, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మెన్ అయిత రాములు, దేవాలయ కమిటీ సభ్యులు బెల్దే వెంకటేష్, మంచాలప్రభాకర్, శ్యామ్‌ఘట్టాన్ని, జిల్లా రమణ, దిడ్డి సత్యం, నూనె వెంకటేశ్వర్లు, పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్‌లో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ ప్రయోగాత్మక నమూనాలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. అనంతరం గణితశాస్త్ర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కె.స్వప్న, పద్మ, గీత, రేణుక, జి.స్వప్న, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య, ఉపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.



పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే 'పేరెంట్స్ టీచర్స్ మీటింగ్' (పిటిఎం)లో భాగంగా శనివారం 'తెలంగాణ ఆహారోత్సవ' కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైనవిద్యతో పాటు, పౌష్టికాహారం అందించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు.పేరెంట్స్, టీచర్స్ సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నా మన్నారు.పౌష్టికాహారం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.రాజిరెడ్డి, జి.శంకర్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్ కుమార్, కొడారి వెంకటేష్, పేరెంట్స్ రేష్మ, చిన్ననరేష్, అశోక్,నర్మద, గంగ, రాధిక, పుష్పలత ఉపాధ్యాయులు శ్రీలత, రజినీ దేవి, కల్యాణి పాల్గొన్నారు.


మోటకొండూరులో..

మోటకొండూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పాఠశాలల అభివృద్ధిలో భాగంగా శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చామాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఆహార వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం మంచి పోషకాలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓపీఎస్ చైర్మెన్ పి.అమృత, ఉపాధ్యాయులు ఎం.నాగరాజు,ఎస్.వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు కొమరయ్య, కృష్ణనవనీత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరో విద్యా,వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు కోరారు.సభల విజయవంతం కోసం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం సాయంత్రం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతిరెండేండ్లకోసారి సంఘం రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తామన్నారు.ఈ ఏడాది రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29, 30వ తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కార్యదర్శులు జీవి రమణారావు, వి.శ్రీదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.కర్నాకర్, సభ్యులు జి.బాలయ్య ఓట్ కన్వీనర్ ఇన్ కృష్ణారెడ్డి, ప్రచురణ కమిటీ కన్వీనర్ జి.వెంకటేశం గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ పి.సుదర్శన్‌రెడ్డి, మల్లేశం, హరిశంకర్, సరిత, మురళీకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.



విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గిరిజన రైతుల వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్ మోటార్‌వైర్లను అపహరించుకున్న సంఘటన మండల పరిధిలోని రెడ్డినాయక్ తండాలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి వేళ పొలాల వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు ఖరీదైన వైర్లను చోరీ చేస్తున్నారని, గతంలో కూడా ఇలాంటి చోరీ ఘటనలు జరిగాయని బాధిత రైతులు ఆరోపించారు. చలీ తీవ్రత ఎక్కువగా ఉండటంతో రాత్రి సమయంలో రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడంలేదని, మరుసటి ఉదయం రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా బోరు మోటార్లు, కరెంట్ వైర్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. రెడ్డినాయక్ తండాకు చెందిన బుక్యా బిక్న, సీతారాం, దిరావత్ బిక్న, శ్రీరాం, వెంకటేశ్, జహంగీర్, మొత్తం 6 గురికి చెందిన మోటార్ వైర్లను దుండగులు దొంగిలించినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. బాధితులు శనివారం భువనగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతామని రూరల్ ఎస్సై వి. సంతోష్‌కుమార్ తెలిపారు.





ఖో ఖో పోటీలో వంగపల్లి క్రీడాకారులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీఎం కప్ ఖో ఖో పోటీలలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లికి గ్రామ క్రీడాకారులకు ప్రథమ బహుమతి సాధించారు. గెలుపొందిన క్రీడారులను వంగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కానుగు కవిత బాలరాజుగౌడ్, కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, పంపరి నర్సింగరావు, అభినందించారు.ఈ కార్యక్రమంలో కానుగు భారత్‌గౌడ్, కానుగు అనిల్‌గౌడ్, కానుగు నవీన్ గౌడ్, ఎండి.గౌస్ పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులర్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది.మహిళలు దాండియా ఆట ఆడతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ఎర్కల సాని లఘు నాటికను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి, భాస్కర్, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కృష్ణ, సంజీవ లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పట్టణకేంద్రానికి చెందిన (బంటుగూడెం) గోర్లేన భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం వారి కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్‌గౌడ్, చెలమనపల్లి లక్ష్మణ్,,సంగం మధు,దిడ్డి నర్సింలు,సంగం వేణు ,కోయ మధు,గోర్లేన సురేష్, ఎర్ర చిన్న, గోర్లేన స్వామి, గోర్లేన నర్సింహులు, గోర్లేన కిష్టయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వాసెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలను మండలకేంద్రంలో శనివారం షాదీఖాన, వైఎస్ఎస్.గార్డెన్‌లో పాస్టర్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల చర్చి కాపరులు,విశ్వాసులు,మైనారిటీ అధికారులు,స్థానిక మండల అధికారులు,పాస్టర్స్ జీవరత్నం సోమయ్య ప్రభుదాస్,జాన్ పాల్, క్రిస్టోపర్ పాల్గొన్నారు.

అసెంబ్లీలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మోత్కూర్

అసెంబ్లీలో శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులు పట్టుకొని పోడియం లోకి వెళ్లి చేసిన తీరును మోత్కూర్‌లో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్‌కు కనీసం గౌరవం ఇవ్వలేని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీరును యావత్ తెలంగాణ ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధిరాలేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఉపాధ్యక్షులు అన్నెపు నరసింహ, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, కోమటి జనార్దన్,శేఖరాచారి, ఖాశీం పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండలంలోని కక్కిరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు అన్నారు.మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన ముక్కామల శ్రీనివాస్ తన తండ్రి లింగయ్య జ్ఞాపకార్థం కక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం రూ.10వేల విలువైన స్కూల్ బ్యాండ్, ఆటోమేటిక్ బెల్‌ను బహుమతిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్‌బాబు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పిట్ట రాంరెడ్డి, సోమన బోయిన వెంకటాద్రి, భాషాని స్వామి ,నర్సింహ, కన్నెబోయిన యాదయ్య పాల్గొన్నారు.



కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం 12వ రోజు కొనసాగింది. ఆర్ట్ ,క్రాఫ్ట్ ఉపాధ్యాయులు వారి కళానైపుణ్యాలు ప్రదర్శించారు.రోడ్డు పైన చదువుతూ నిరసన తెలిపారు.. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ,టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్‌గౌడ్, పీఆర్‌టీయూ పీఏపల్లి మండలఅధ్యక్షులు కె.మూన,ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ క్రాంతికుమార్ ,నీలాంబరి, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండచంద్రశేఖర్, మహిళాఅధ్యక్షురాలు గుమ్మలమంజులారెడ్డి,మహిళాకార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ సావిత్రి , కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు పాల్గొన్నారు.

జేఎంజే పాఠశాలలో క్రీడాపోటీలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలోని జేఎంజే ఉన్నత పాఠశాలలో శనివారం పెరెంట్స్ స్పోర్ట్స్ మీట్ సందర్భం పురస్కరించుకొని విద్యార్థుల క్రీడాపోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయాభార్గవి, తల్లిదండ్రులతో ఒలంపిక్ టార్చ్‌ను వెలిగించిన అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఉమెన్స్ కు రెడీ టు స్కూల్, క్యాచ్ ద బిస్కెట్,బిల్డింగ్ ఆక్టివిటీ, మెన్స్‌కు గ్లాస్ కలెటింగ్, రోల్ ద బాల్ విత్ స్టిక్, సేక్ రేస్, కపుల్ గేమ్స్, టీమ్ గేమ్స్ కబడ్డీ,టగ్ ఆఫ్‌వార్ క్రీడలు నిర్వహించారు. క్రీడలలో 300 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ క్రీడలో పోలెండర్ టీమ్ మొదటిస్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో హరికృష్ణ టీమ్ గెలుపొందింది. నేడు మొదటి,ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందిస్తామని క్రీడల నిర్వాహకులు తెలిపారు. ప్రోగ్రాంను ఇంత విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన తల్లిదండ్రులందరికీ జేఎంజే తరపున ప్రిన్సిపాల్ సిస్టర్ జయభార్గవి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహాలక్ష్మి పథకంతో ..

6 కోట్ల మంది ప్రయాణికులు..రూ. 298 కోట్ల లబ్ది

- ప్రగతి రథం... ప్రజలకు నేస్తం
- ప్రతిరోజు అదనంగా లక్ష మంది ప్రయాణం
- నల్లగొండ రీజియన్ లో.. 620 బస్సులతో ప్రయాణికులకు సేవలు
- ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే.జానిరెడ్డితో నవతెలంగాణ ముఖాముఖి...

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సత్వరమే రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అమలు జరిగిన పథకం మహాలక్ష్మి పథకం. తద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. మధ్యవర్తులు లేకుండా నేరుగా మహిళలు లబ్ది పొందే ఏకైక పథకం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు నల్లగొండ రీజియన్ పరిధిలో సుమారుగా ప్రతిరోజు 1 లక్ష,86,000 మంది ప్రయాణికులు బస్సులో ప్రయాణం చేసేవారు. గతేడాది డిసెంబర్ లో ప్రారంభమైన మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో ప్రతిరోజు ఒక లక్ష మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆదరించి సద్వినియోగం చేసుకుంటున్నారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది డిసెంబర్ వరకు మహాలక్ష్మి పథకం ద్వారా జీరో టికెట్స్ తో 6 కోట్ల మంది ప్రయాణం చేసి రూ.298 కోట్ల లబ్ది పొందినట్లు. ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కే జానీ రెడ్డి. పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగారీజినల్ మేనేజర్ కే జానీ రెడ్డి నవ తెలంగాణముఖాముఖి....

మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు ప్రతిరోజు రీజన్ పరిధిలో ఎంతమంది ప్రయాణికులు ప్రయాణం చేసేవారు ? పథకం అమలు తో పెరిగిన ప్రయాణికుల సంఖ్య ఎంత?

గత డిసెంబర్ నెలలో మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు నల్లగొండ రీజినల్ లో ప్రతిరోజు 1,86,000 మంది ప్రయాణం చేసేవారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైన తర్వాత ప్రతిరోజు లక్ష మంది అదనంగా ప్రయాణికులు బస్సులో ప్రయాణం చేస్తున్నారు.

పథకం అమలైన రోజు నుంచి నేటి వరకు ఎంతమంది ప్రయాణికులు మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ?

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు



ప్రయాణం ప్రభుత్వం ప్రత్యేకంగా కల్పించడంతోఆరు కోట్ల మంది ప్రయాణికులు.. రూ.298 కోట్ల లబ్ది పొందారు.

మహాలక్ష్మి పథకం అమలైన తర్వాత భారీగా పెరిగిన ప్రయాణికులతో ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది దీనిపై మీరు ఎలా స్పందిస్తారు?

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజల సంస్థ ప్రజల కోసం ప్రగతి రథం... ప్రజలకు నేస్తంగా ఉంటుంది. బస్సుల్లో ప్రయాణికులు పెరిగినప్పటికీ సిబ్బంది ఇబ్బంది పడకుండా మానసికంగా సిద్ధం చేసి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చి విధులు నిర్వహించే విధంగా కృషి చేస్తున్నాం.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న, ఏడు డిపోలలో ప్రస్తుత బస్సుల సంఖ్య సిబ్బంది వివరాలు తెలుపగలరు?

ఉమ్మడి నల్లగొండ జిల్లా నల్లగొండ రీజియన్ పరిధిలో ఉన్న ఏడు ఆర్టీసీ బస్సు డిపోలలో మొత్తం 620 బస్సులు ఉన్నాయి. అందులో 220 ఆర్టీసీ అద్దె బస్సులు, 400 ఆర్టీసీ బస్సులతో 2350 సిబ్బందితో సేవలందిస్తున్నాం.. ఒక్కొక్క బస్సు కు 4.6 శాతం మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉద్యోగ నియామకాలు కొనసాగుతున్నాయా? సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో ప్రస్తుతం నియమ కాల ప్రక్రియ కొనసాగుతుంది. ప్రభుత్వ నిర్ణయం మేరకు నియామకాలు జరుగుతాయి. ప్రస్తుతం ఉద్యోగి పదవీ విరమణ 58 సంవత్సరాలు నుంచి 61 సంవత్సరాలకు పెంచారు. ప్రస్తుతం కేవలం ఉద్యోగ విరమణ మాత్రమే కొనసాగుతుంది. నూతన నియమకాలు లేవు. రీజియన్ పరిధిలో 80 మంది డ్రైవర్ల కొరత ఉంది.

ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారు.?

ఆర్టీసీ రోడ్డు రవాణా సంస్థకు ప్రయాణికులు నిధి వారికి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ సిబ్బంది. ఆర్టీసీ సంస్థలో పనిచేసే సిబ్బంది కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటుంది. ప్రస్తుతం పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా వారి ఆరోగ్యాలను కాపాడేందుకు హెల్త్ గ్రాండ్ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించి 98 శాతం ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము. వారి కుటుంబ భాగస్వాములను కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రతి డిపోలో ఇద్దరు హెల్త్ వాలంటీర్లు నియమించి షుగర్ ,బీపీ లను ప్రతినెల పరీక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.ప్రతి ఆర్టీసీ ఉద్యోగికి ఆరోగ్య సమస్యలు వస్తే వారి ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ఎలాంటి షరతులు లేకుండా 20 లక్షల వరకు ఖర్చు పెట్టేది కేవలం ఆర్టీసీ మాత్రమే

బస్సులో 60 నుంచి 120 మంది ప్రయాణికులు ఎక్కడం వల్ల సిబ్బందికి అదనంగా భారం పడుతుంది కదా? ఈ భారానికి తగ్గట్టు సిబ్బందికి ఆర్థికంగా లాభం చేరుతుందా?

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే బస్సుల సంఖ్య కనుగుణంగా ప్రతిరూట్లో ఒక టార్గెట్‌ను సంస్థ నిర్ణయిస్తుంది. ఆ టార్గెట్ అధిగమించిన వారికి గతంలో రూ.750 వరకు ఇన్సెంటివ్ పొందేవారు. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత రూ.1000 వరకు పొందే విధంగా చర్యలు తీసుకున్నారు.

ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు వెళ్లడం లేదు కదా? దీనికోసం ప్రత్యేకంగా ఏమైనా ప్రణాళిక రూపొందించారా?

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో త్వరలో నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయి ఆ బస్సుల సంఖ్య పెరిగిన తర్వాత ప్రయాణికుల అవసరాలను బట్టి ప్రతి గ్రామానికి బస్సులు నడిపేందుకు కృషి చేస్తాం.

అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఐ (ఎం)పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసినట్లుగా వ్యవహరించిన హోంమంత్రి అమిత్‌షా అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య, మండలకార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, గన్నేబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, భావండ్లపల్లి సత్యం, పుట్టల ఉదయ్ కుమార్, శాంగొండ రామచంద్రం, రాసాల రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,పఠన కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొన్నముని కృష్ణ,నాయకులు రామసాని అనిల్ రెడ్డి, సాయికుమార్, కృష్ణ పాల్గొన్నారు.



రామన్నపేటలో..

రోడ్డుపైకి మురుగునీరు

- పట్టించుకోని పాలకవర్గం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం ఆరో వార్డు వడ్డెర బస్తీకాలనీలో నివాసస్థలాల మధ్యలో ఒక రెండు నెలల నుండి మురుగునీరు ఇళ్లల్లోది, రోడ్డుపైకి వచ్చి చేరి దుర్గంధం వెదజల్లుతుంది.రోడ్డు కూడా నిత్యం వాహనాలు, మనుషుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.పాలకవర్గ సభ్యులు మాత్రం పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.అంతకుముందు ప్లాట్‌ల నుండి మోరి కనెక్షన్ ఉండేదాని కాలనీవాసులు దండల యాదగిరి చెప్పాడు. మురుగునీరు రోడ్లపైకి రావడంతో కాలనీవాసులకి విష జ్వరాలు, అంటు రోగాలు వస్తున్నాయని కాలనీవాసులు వల్లేపు కుమార్, వల్లేపు రాజు, వల్లెపు శ్రీను, వల్లెపు ఐలయ్య బాధితులు తెలిపారు. వెంటనే మోరిని పునర్నిర్మాన పనులు చేపట్టి, కాలనీవాసుల డ్రయినేజీ సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.



పేదరికం దాటి సర్కారు కొలువుకు...



- కుటుంబ బాధ్యతలతో పాటు చదువు...
- ఫలించిన శ్రమ -కానిస్టేబుల్‌గా ఎంపిక
- కష్టపడి చదివి.. ఫలితం సాధించి

నవతెలంగాణ-త్రిపురారం

తల్లి దండ్రులు వ్యవసాయ కూలీలు అయినా తమ కష్టం ఆమెకు తెలియనీయలేదు... చదువులు చెప్పించడానికి రెక్కలు ముక్కలు చేసుకున్నారు. వారి కష్టాన్ని చూసిన ఆమె తమ భవిష్యత్ కోసం అహర్నిషలు కృషి చేసింది. పెండ్లయి. ఇద్దరు పిల్లలు కలిగిన తరువాత పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది..

త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన సాలయ్య-జయమ్మ వ్యవసాయ కూలీలు వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరిని డిగ్రీ వరకు చదివించారు. కుమార్తె నక్క సంధ్య 2017లో డిగ్రీ (బీఎస్సీ) పూర్తి చేసింది. ఏదైనా ప్రభుత్వ కొలువు సాధించాలనే తపన ఉండేది. ప్రయత్నంలో ఉండగా చదువు అయిపోగానే 2018లో ఆమెకు వివాహం జరిపించారు. భర్త ప్రైవేటు ఉద్యోగం తరువాత ఇద్దరు కుమారులు కలిగారు.. అయినా తన లక్ష్యాన్ని మాత్రం మరవలేదు.. కుటుంబ బాధ్యతలు చేపడుతూనే ఉన్న కొద్ది సమయంలోనే పోటీ పరీక్షలకు సిద్ధమయిం ది.ఉపాధ్యాయురాలు కావాలనే అనుకుంది. అంతలోనే ఆమె అన్న శ్రావణ కుమార్ 2020 సంవత్సరంలో కానిస్టేబుల్ గాఉద్యోగం

తన లక్ష్యాన్ని మాత్రం మరవలేదు. కుటుంబ బాధ్యతలు చేపడుతూనే ఉన్న కొద్ది సమయంలోనే పోటీ పరీక్షలకు సిద్ధమయింది. ఉపాధ్యాయురాలు కావాలనే అనుకుంది. అంతలోనే ఆమె అన్న శ్రావన్ కుమార్ 2020 సంవత్సరంలో కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించాడు. అప్పటి నుంచి అన్నను స్ఫూర్తిగా తీసుకుంది. పోలీసు ఉద్యోగం సాదించాలనుకుంది. అన్న శ్రావణకుమార్, భర్త హనుమంతు శంకర్ సహకారం. కఠోర శ్రమ తోడయింది 2022 సంవత్సరంలో పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ పడటంతో దరఖాస్తు చేసింది.. సివిల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ఇటీవల శిక్షణ పూర్తయింది. నిరుపేద కుటుంబానికి చెందిన అన్నా, చెల్లెలు పోలీసు కొలువులు సాధించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

సంధ్య, కానిస్టేబుల్

నా చిన్నప్పటి నుంచి మా కుటుంబ కష్టాలు చూస్తూ పెరిగాను.. బిడ్డలు బాగా బతకాలనే రేయింబవళ్లు శ్రమించారు. అందుకే ఉద్యోగం సాధించేలనే పట్టుదల ఉండేది. పెళ్లి, కుటుంబం బాధ్యతలు ఏది అడ్డంకి కాదు.. నిరంతర శ్రమతో పాటు కుటుంబ సభ్యుల సహకారంతో నా

లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు స్వాధీనపర్చాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు ఇండ్లు స్వాధీన పరచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణ ంలోని పద్మనగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధి దారులను కలిసి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం ప్రారంభిం చిందన్నారు. 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసిందని తెలిపారు. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించిందన్నారు. కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని జోక్యం చేసుకొని డబుల్ బెడ్‌రూం ఇండ్లు సందర్శించాలని , మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు స్వాధీన పరచాలని కోరారు. . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పద్మ నగర్ శాఖ కార్యదర్శి గంజి నాగరాజు ,లబ్ధిదారులు కొలను నిర్మల ,రాపోలు యాదమ్మ ,జి స్వరూప ,దొంత సుజాత ,రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు.



28, 29, 30వ తేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-చండూరు

టీఎస్ యూటీఎఫ్ విద్యావైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్ లో ఈ నెల 28, 29 ,30 తేదీలలో నిర్వహించనున్నట్టు ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రామలింగయ్య, తెలిపారు. శనివారం స్థానికంగా రాష్ట్ర మహాసభల పోస్టర్లను మండల విద్యాశాఖాధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి గ పుల్లెంల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన, మండల ప్రధాన కార్యదర్శి పెండెం గంగాధర్‌తో కలిసి మాట్లాడుతూ ఈ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28న రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రావిరాల రమేష్ , మండల మహిళా కార్యదర్శి యశోద , మండల బాధ్యులు పెందోట నరేష్ , పగిళ్ల అనిల్ కుమార్ , శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చండూరులో...

హాలియా :యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల వెంకటేశం అన్నారు. ఈ నెల 28, 29 ,30 తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్స్ లో జరగబోతున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా హాలియా మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి జిల్లా కోశాధికారి వడత్య రాజు జిల్లా కార్యదర్శి రమాదేవి, వెంకటరామిరెడ్డి, ప్రశాంత్ కుమార్, సునీత, కృష్ణవేణి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల ప్రసాద్ నాగేశ్వర రావు, మహేష్ ముజాహిద్ రవీందర్ పాల్గొన్నారు.



హాలియాలో..

పాలకులు మారినా.. సమస్యల పరిష్కారం నిల్

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రభుత్వాలు మారినా, పాలకులుగ మారినా ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్ల స్థలాల కోసం పూలే విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. రెండవ రోజు శనివారం దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించారు. దీక్ష చేపట్టిన ఆ పార్టీ నాయకులు తలారి రాంబాబు, శ్రీనులకు నాగార్జున సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. విద్య వైద్యం కార్పొరేట్ పెద్దల చేతుల్లోకి పోవడం వల్ల అవి ద్రాక్ష లా మారిపోయాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు పేదలను దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ దావఖానాలు మందులు వసతుల కొరత తీవ్రంగా ఉందని, బడ్జెట్ కేటాయించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.



ముగిసిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు



నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు విద్యకు ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు ముఖ్యమని అడిషనల్ కలెక్టర్ గంగాధర్ తెలిపారు శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయంలో ఈనెల 16 నుండి ప్రారంభమైన సీఎంకప్ జిల్లాస్థాయి పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా యువజన, క్రీడల అధికారి కే.ధనుంజయులు అధ్యక్షతన నిర్వహించిన సభలో అదనపు కలెక్టర్ మాట్లాడారు .విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా సదుపాయాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తుందన్నారు.విద్యతో పాటు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించి లబ్ది పొందాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులు భవిష్యత్తులో విద్య, ఉపాధిల్లో రిజర్వేషన్లు పొందవచ్చన్నారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తు ఇంకా ఎన్నో పథకాలను సాధించాలని ప్రతి క్రీడలో ను ఎన్నో మెలుకువలు నేర్చుకొంటూ ప్రగతిపథంలో మన యాదాద్రి- భువనగిరి జిల్లా పేరును నలదిశల వ్యాపించేలా కష్టపడి ముందుకు సాగాలని కోరారు.భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేజ్‌చిస్తి మాట్లాడుతూ క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలి అని కోరారు. జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి, రాష్ట్ర స్థాయి లోను, జాతీయస్థాయిలోను పేరుతేవాలని కోరారు.కబడ్డీ(మెన్), వాలీబాల్(బాలురు), బాస్కెట్‌బాల్(మెన్), హ్యాండ్బాల్(బాలికలు),17న కబడ్డీ(మెన్) వాలీబాల్(బాలికలు),బాస్కెట్‌బాల్(ఉమెన్), హ్యాండ్ బాల్(బాలురు), బేస్బాల్, 18న ఫుట్ బాల్(మెన్, ఉమెన్) రెజ్లింగ్, సైక్లింగ్, ఆర్చరీ, లాన్టెన్నీస్, చెస్, యోగా, నెట్ బాల్, 19న ఖోఖో(మెన్, ఉమెన్), అట్యాపాట్యా, రోయింగ్, షఉటింగ్, స్క్వాష్, కనోయింగ్ అండ్ కాయాకింగ్, బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్, 20న పారాగేమ్స్- అథ్లె టిక్స్, స్టాండింగ్ వాలీబాల్, క్రికెట్, వీల్ చైర్ బాస్కెట్బాల్, సైక్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నీస్, కరాటే, జూడో, ఉష, సెపక్ తక్రా, తైక్వాండో, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవన్లిఫ్టింగ్, సాఫ్టేల్ హాకీ, అథ్లెటిక్స్(ఓపెన్ టూ ఆల్)మొదలకు క్రీడాలు నిర్వహించడం.టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, సీఓఈ- బాలుర, భువనగిరి కబడ్డీ(మెన్), వాలీబాల్ (బాలురు), ఖో - ఖో (బాలికలు) ఫైనల్ గేమ్స్ ఉత్కంఠ భరితంగా ఉత్సవ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల పీడీలు, పీఈటీలు, వివిధ సాంస్కృతిక కళాకారులు, విద్యార్థులు, యువకులు 600మందికి పైగా విద్యార్థులకు గెలుపొందిన క్రీడాకారులకు పార్టీసీపేటేషన్ సర్టిఫికెట్, మెరిట్ సర్టిఫికెట్ లు, షీల్డ్‌లు, మెమోంటోలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు'

నవతెలంగాణ-రామన్నపేట

పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల పూర్తిస్థాయి నిర్మాణానికి, ఆధునికీకరణకు, బలోపేతానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేకశ్రద్ధతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడం అభినందనీయమని స్వాగతియమని టీడీపీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ అన్నారు. అసంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్వల పూర్తిస్థాయి నిర్మాణానికి రూ.224కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా రైతుల ఆశలు నెరవేరుతాయని, ఎదురుచూపులు కలిస్తాయన్నారు. గత ప్రభుత్వంలో పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలకు రూ.350 కోట్లు నిధులు మంజూరు చేశామని, కాలువలు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని, విపరీతమైన ఆర్భాటాలు చేసే శిలాఫలకాలు వేసుకొని శిలాఫలకలకే పరిమితమయ్యారని ఆరోపించారు. కాలువలు పూర్తి కాలేదని ఎక్కడ ఏసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో లాగా పునరావృత్తం కాకుండా నిధులు మంజూరు విషయంలో తీసుకున్న పెద్దతోపాటు ఎమ్మెల్యే పూర్తిస్థాయిలో ఈ కాలువల నిర్మాణం అయ్యేలా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రామన్నపేట మండల అధ్యక్షులు మీర్జా ఫజల్‌బేగ్, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, చేనేత నాయకులు గోషిక చక్రపాణి, టీడీపీ సెల్ మండలఅధ్యక్షులు పున్న వెంకటేశం, నాయకులు బత్తుల సత్యం, పోచబోయిన మల్లేశం, మహేందర్, గంజి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-మునగాల

మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చురుకుగా జరుగుతుందని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. శనివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.ప్రజాపాలనలో 13072 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక కో సం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సర్వేను తహసీల్దార్, ఎంపీడీఓలు పర్యవేక్షిస్తున్నారు.ఇప్పటివరకు 22గ్రామ పంచాయతీల పరధిలో 3939 దరఖాస్తులను పరిశీలించినట్లు చెప్పారు.మండలంలో సర్వే 30 శాతం పూర్తయినట్లు తెలిపారు. సర్వే పారదర్శకంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.సర్వే చేసే పంచా యతీ కార్యదర్శులకు అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-మఠంపల్లి

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్సై పి.బాబు మండల కేంద్రంలోనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల , కళాశాలలో శనివారం సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై,రోడ్డు ప్రమాదాలపై పోలీసుకళాబృందంతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈసందర్భగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, స్కూల్‌లో,కళాశాలలో చదువుకునే విద్యార్థులు,యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావొద్దన్నారు.బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని వివరించారు.సైబర్‌మోసాలపై టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది నర్సింహారావు, మహమ్మద్, కళాబృందం సిబ్బంది గోపయ్య గురులింగం,చారి, నాగార్జున పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిల్లుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-కోదాడ

బీసీకులాల హక్కుల కోసం కోదాడ పట్టణాన్ని వేదికగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన పిల్లుట్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిలుట్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | డిసెంబర్ 22, 2024 | www.navatelangana.com

అంతర్రాష్ట్ర ధాన్యం చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఐజీ

నవ తెలంగాణ-దామరచర్ల



ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర ధాన్యం చెక్ పోస్ట్ ను మల్టీ జోన్ రెండవ ఐజీ వి .సత్యనారాయణ, ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలసి శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు , మిర్యాలగూడ రూరల్ సి ఐ .వీరబాబు , వాడపల్లి ఎస్ ఐ. హరి కృష్ణ తోపాటు ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాము కుంట విద్యారినుల ఎంపిక

నవతెలంగాణ-రాజపేట





ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సీఎం కప్ 2024 పోటీలలో 18 సంవత్సరాల లోపు వాలీబాల్ పోటీలలో పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు రెడ్డిబోయిన సాహితి, గోడుగు మనుష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శనివారం ఎంఈఓ చందా రమేష్ ు వివరాలు చెప్పారు. వీరిద్దరూ భువనగిరి లో జరిగిన పోటీలలో రాజపేట మండలం తరపున పాల్గొని రాష్ట్ర స్థాయి ఆడటానికి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ నెల 23 నుండి జరిగే ఆటలలో రాష్ట్ర స్థాయి లో ఆడటానికి ఎంపిక అయిన వీరిద్దరిని మండల విద్యాధికారి చందా రమేష్, ఎస్‌జీఫ్. మండల సెక్రెటరీ పి.మధు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎ.ప్రభ, ఉపాధ్యాయులు అభినందించారు.

అక్రమ అరెస్టులను ఖండించండి



నవతెలంగాణ-కోదాడరూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చలో హైదరాబాద్‌కు వెళుతున్న సీఐటీయూ నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు శనివారం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి మాయమాటలు చెప్పి గద్దెనెక్కి కాలగర్భంలో కలిసిపోయారన్నారు.కొన్నేండ్లుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం లేక వెట్టిచాకిరి చేయించుకున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు మా సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ వెళుతుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు దాసరి శ్రీనివాస్, నక్క గోపి. వి.రాములు, చల్ల నర్సింహారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ ు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో తలపెట్టిన కార్మికుల ధర్నాకు వెళ్లకుండా స్థానిక పోలీసులు



సిఐటియు నాయకులు, కార్మికులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోచింతకాయల సీతయ్య, శీతల చందు , ఏర్ల ప్రసాదు, మలకలపల్లి వీరయ్య, ఆత్కూరు వెంకట్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలి

- కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను శనివారం మండలకేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేసిన ప్రజా ప్రతినిధులు ఉన్న నిండు పార్లమెంట్లో మాట్లాడిన తీరుపై రాజ్యాంగ ఉల్లంఘన కేసు నమోదు చేసి వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్‌షాను బర్త్ రఫ్ చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి అనగంటి మీనయ్య, రైతు సంఘం నాయకులు పాతూరు శ్రీనివాసరావు కెవిపిఎస్ మండల నాయకులు కోదాటి సైదులు, బరిగల సైదులు, సిద్ధపంగా రాములు, వజ్రపు వెంకటేశ్వర్లు చలసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పై అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ శ్రీవాణి



నవతెలంగాణ-మునగాల

ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి వుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ శ్రీవాణి అన్నారు.శనివారం మండల పరిధిలోని ఆకుపాములలో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అందరికీ న్యాయం పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు.విద్యార్థులు నేరాలజోలికి వెళ్ళరాదని సూచించారు. భావితరం వారసులుగా విద్యార్థులు న్యాయ సేవలపై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించాలన్నారు.కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భ విష్యత్తులో జీవితం అంధకారంగా మారుతుందన్నారు.మత్తు పదార్థాలు, బాల్యవివాహాలు, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం, మూఢ నమ్మకాలు,వరకట్నం వేధింపులు వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల లీగల్ సెల్ చైర్మెన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కేమూర్తి,సూర్యాపేట అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, కోదాడ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, సెక్రెటరీ చింతకుంట్ల రాంరెడ్డి, ప్రిన్సిపాల్ శోభారాణి,వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ,మల్లయ్య, న్యాయవాదులు ఉయ్యాల నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా మ్యాథమెటిక్స్ డే వేడుకలు

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ గణిత శాస్త్రవేత్త మేధావి శ్రీవాస రామానుజన జయంతి సందర్భంగా ప్రపంచ మ్యాథమెటిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు వ్యాసరచన, స్పీచ్ ,క్విజ్ , కృత్యాలు తయారు, రంగోలి, డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఇందులో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ నాగేశ్వరరావు నాయక్ సీనియర్ ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, సరస్వతి, జాను, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగర్జున, వసుంధర, నజీర్, శ్రీనివాస్, బాలాజీ ,సువర్ణ, శంకరయ్య, కోటయ్య, నరేందర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చండూరు : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం శనివారం చండూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పాఠశాలలో గణితం నమూనాలను ప్రదర్శించగా విద్యార్థులు క్యూలైన్లలో వెళ్లి తిలకించారు. ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో విద్యార్థులు గణిత కళారూప ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వీరేశం, యాదయ్య, సుధా రాణి,యాదగిరి, చంద్రకళ, సోఫియా విజయకుమారి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచితంగా న్యాయసహాయం అందిస్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



స్వతగా న్యాయవాదిని నియమించు కోవడానికి ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవ అధికార సంస్థ తరపున ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అన్నారు.శనివారం స్థానిక సభ్యులు తనిఖీ చేసి అనంతరం ఆమె మాట్లాడారు. క్షణికావేశంలో కేసుల పాలైన వారు సమాజంలో అగౌరవం పాలు కావటమే కాకుండా కుటుంబంలోనూ సమాజంలోనూ చిన్నచూపు చూడటం జరుగుతుంది. దీంతో వారు మానసిక ఒత్తిడికి గురవుతారన్నారు.నేరప్రవృత్తిని వీడి శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.సబ్‌జైలులో సందర్శించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లాలో అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయసేవలు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు రామినేని వెంకటేశ్వర్లు, జిల్లా ఉచిత న్యాయ సహాయవాదులు పి.వెంకటేశ్వర్‌రావు, బట్టు ప్రవీణ్,సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తానాయక్, ఎస్సై ముత్తయ్య, మంత్రి ప్రగడ సీతయ్య, సైదిరెడ్డి, మౌలాబి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శనివారం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .మృతులు దారం పరమేష్ యాదవ్, దుబ్బ అంజయ్య,తుడుం లింగయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, బీఆర్ఎస్‌వైస్‌మండల ప్రెసిడెంట్ తుడుం రాకేష్, మాజీ వైస్ ఎంపీపీతిరుమలనాథ గుడి మాజీ చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, బాలయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీను యాదవ్,కమ్మంపాటి వెంకటయ్య, కట్టెబోయిన సురేష్,పిట్టల అంజి,దుబ్బ శ్రీను,రేవెల్లి పెద్దులు,నితిన్,గజ్జల నాగార్జున రెడ్డి, వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

ధ్యానం.. ప్రశాంత జీవన యానం

విద్యార్థి, ఉద్యోగి ఎవరికైనా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి, కోపం, ఆందోళన వంటివి పెరుగుతున్నాయి. అది మానసిక సమస్యలకు దారి తీస్తాయనేది తెలిసిన విషయమే వీటన్నింటిని అదుపు చేసేది ఒక్క ధ్యానం మాత్రమే అంటున్నారు. బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి.శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా సాగర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు ఆయు, ఆరోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

చలికాలం వరి నారుమడి యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలో రైతులకు నారుమడి యాజమాన్యంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాస్ రైతులకు పలు సూచనలు చేస్తున్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఏఈఓ శివకుమార్‌తో కలిసి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. తెలంగాణ రబీ వరి పంట దిగుబడి సామర్థ్యాన్ని పరిమితం చేసే ప్రధాన నిరోధకాలలో చలి తాకిడి తీవ్రమైనది. యాసంగిలో వరి నర్సరీలను నవంబర్ రెండో పక్షం నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు పెంచుతారు. డిసెంబరులో నాటిన నర్సరీలు తక్కువ ఉష్ణోగ్రత (రోజువారీ కనిష్ట ఉష్ణోగ్రత 9-18 డిగ్రీల సెల్సియస్) ఉండటం వలన, ఇది మొలకల పెరుగుదలను తీవ్రంగా నిరోధిస్తుంది మరియు కొన్నిసార్లు మొలకలు చనిపోవడానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు.అనారుమడి సమయంలో చలి ఉధృతి వల్ల సాదారణంగా గమనించే లక్షణాలు తక్కువ మొలక శాతంనారు పెరుగుదల మందగించడం ఆకు పసుపుపచ్చగా మారడం, ఎత్తు తగ్గి ఎదుగుదల మందగించడం. చలి ఉధృతిని బట్టి పంట కాలం 10 నుంచి 15 రోజుల వరకు పెరిగే అవకాశముందని సూచించారు.ఫలితంగా సాధారణ వర్షాకాలంతో పోలిస్తే నారు నాటడానికి నాలుగు ఆకుల దశలకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు. శీతాకాలంలో తక్కువ గాలి మరియు నీటి ఉష్ణోగ్రతలు నారుమడి పెరుగుదల క్షీణించటానికి ప్రధాన కారణాలు, మరియు దీనిని అధిగమించడానికి, స్థిరమైన వరి ఉత్పత్తిని పొందడానికి తగిన వరి నారుమడి యాజమాన్య పద్ధతులను అవలంబించాలని తెలియజేశారు.రైతులు చలికి తట్టుకునే వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని, నారుమడిలో మండె కట్టిన విత్తనాలను వేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి. నారుపోసుకునే ముందు నారు మడికి సరిపడా సుమారు 2 క్వింటాళ్లు బాగా మాగిన పశువుల ఎరువు/కోళ్ళ ఎరువు, కిలో జింక్ సల్ఫేట్ తప్పని సరిగా వేసుకోవాలని కోరారు. భాస్వరాన్ని రెట్టింపు మెతాదులో వేసుకోవాలి నారుమడి విస్తీర్ణానికి 5 కిలోల భాస్వరాన్ని వేయాలి ఇది 1 హెక్టార్ కు సరిపోతుంది.) రాత్రిపూట నారుమడిలో నిండుగా నీళ్లు ఉంచి ప్రొద్దునే తీసివేసి మళ్లీ కొత్త నీరు పెట్టాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో పలుచని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ ఎరువుల సంచులతో కుట్టిన పట్టాలను సాయంత్రం వేలలో కప్పి ఉదయం పూట తీసివేయాలని సూచించారు. రాత్రి ఉష్ణోగ్రతలు 10డిగ్రీల కంటే తగ్గినప్పుడు చలి తీవ్రత పెరిగి నారు ఎర్రబడడం, సరిగ్గా ఎదగకపోవడం పంట కాలం పెరిగిపోవడం, పోషకలోపాలు ముఖ్యంగా జింక్ లోప లక్షణాలు కనిపించే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. ఈ లోప నివారణకుగాను లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే స్వర్ణఫాల్/పార్ములా -4వంటి సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 5రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారీ చేసుకోవాలని చెప్పారు. కాండం తొలిచే పురుగు బారి నుంచి నారును కాపాడుకునేందుకు, నారు తీయడానికి వారం రోజుల ముందు, 5సెంట్ల నారుమడికి 800గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉంటే అగ్గితెగులు ఆశించే అవకాశం ఉన్నది. ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 0.6గ్రాముల ట్రైసైక్లోజోల్‌ను కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. ఈ పద్ధతులను రైతులు పాటిస్తే ఆరోగ్యవంతమైన నారును పెంచుకొని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకి భరోసా కల్పించారు.



ఆశీర్వద సువార్త స్వస్థత సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 12,13,14న జరిగే ఆశీర్వద సువార్త స్వస్థత సభలను జయప్రదం చేయాలని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక చర్చిలో జరిగిన సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు.జనవరి నెలలో ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా ఆశీర్వద సువార్త స్వస్థత సభలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిషప్ సాల్మాన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రేణుక రీచ్, హెప్సిబా, బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హాజర్య, రెవ. ఇంజమూరి గాబ్రియేల్, డా. జలగం జేమ్స్, రెవ. డా. రెమడాల రూబెన్, జి. బాబు రావు, రాజా బాబు, రెవ. డా. పంది మార్క్, రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, యల్క ప్రభాకర్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్,బానోత్ సుధాకర్,దానియేలు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మీట్స్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుకలు

నవతెలంగాణ-చిలుకూరు



విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అందిపుచ్చుకోవాలని మీట్స్ కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి,కళాశాల వైస్‌చైర్మెన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని నారాయణపురం గ్రామానికి దగ్గరలో ఉన్న మీట్స్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తగు సలహాలు ,సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఐకమత్యంతో ఉండాలని, కళాశాలలో డిజిటల్ లైబ్రరీ ల్యాబును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.నర్సిరెడ్డి, బీఫార్మసీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాము, లైబ్రరీ ఇన్‌చార్జి రామారావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నేను అనగా కొప్పు కృష్ణయ్య తండ్రి ముత్తయ్య వయసు 62 కులం గౌడ్ గ్రామం నార్కట్‌పల్లి. చేయు మనవి ఏమనగా నా యొక్క పాస్ పోర్ట్ నెంబర్ Q092532 తేదీ 20.07.1993 గల పాస్ పోర్ట్ ఇండియన్ గవర్నమెంట్ జారీ చేసింది. ఇల్లు మార్చే క్రమంలో పాస్ పోర్ట్ పోయినది. నార్కట్‌పల్లి మెయిన్ రోడ్డు మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొత్త ఇల్లు కట్టుకొని నా యొక్క పాత ఇల్లును ఖాళీ చేసి కొత్త ఇంటికి మారే క్రమంలో నా యొక్కపాస్ పోర్ట్ పోయినది.పాస్ పోర్ట్ కోసం నేను వెతికినప్పటికీ దొరకలేదు. కావున పాస్ పోర్ట్ దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు ఇవ్వగలరు.

ఇట్లు
కొప్పు కృష్ణయ్య
తండ్రి ముత్తయ్య
గ్రామం నార్కట్‌పల్లి.
సెల్ ఫోన్.9391146676

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (SC/ST DISTRICT JUDGE) AT NALGONDA
O.P.No. 23 OF 2023

BETWEEN:
Somanaboyina Ganesh S/o Saidulu
...**PETITIONERS.**
AND
N. Venkatesh & anothers
...**RESPONDENTS.**

TO
R_1 **N.Venkatesh S/o pandu** Age: 37 years R/o H.No 18-67/2 Gandhinagar Devarakonda Town & Mandal , Nalgonda District
R_2 **Uppala mangamma W/o Srinivas** Aged: major R/o Mig-150 Housing baord colony Miryalaguda town and Mandal,Nalgonda district (Owner of the DCM bearing No. TS -05-UC-1865)

Take notice that the above named Petitioners filed the above case for grant of compensation against you and the said case is posted to 03/01/2025 for your appearance. Therefore you are hereby informed to be present on 03-01-2025 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT //
R.BHUPAL REDDY
PADAM SEENAIAH.
Advacate Nalgonda.
NALGONDA,
D 21-12-2024.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Pola Durga Prasad, S/o. Pichaiah @ Biksha pathi, R/o. Suryapet** proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY
Item No. 1 : Plot No.22 to an extent of 240 Sq.Yards equivalent to 202.34 Sq.Meters in Sy.No. 464 of Pragnapur Revenue Village situated at Ward No.1, within the limits of Gajwel Municipality, Gajwel Mandal, Medak District and bounded by :-
North : Others Plot
South : Plot of Pola Durgaprasad
East : 18 Feet Road
West : Plot of Parapatika Chandrakala

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.)LL.B.
Advocate & Notary
H.No. 3-1-72, M.R.O. Office Road,
SURYAPET - 508 213,
Suryapet Dist T.S)
Cell No.98481-98660

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT CHOUTUPPAL
O.S. NO. 307 OF 2024

BETWEEN:
1. Kandi Sathamma, W/o: Late Narayana Reddy, Age 63 years,
2. Kandi Dhan Reddy S/o" Late Narayana Reddy, Age 39 years, Both are Occ: Agriculter, and Both are R/o. H.No.5-55, Yellambai H/o Koyyalagudem Village, Choutuppal Mandal, Yadadri-Bhuvanagiri District
....*Plaintiffs*

And
1. The Tahsildar,Choutuppal and other
To,
2. To whomsoever it may concern
....*Defendants*

NOTICE
That the above case is filed by the plaintiffs against the defendants for Declaration to declare them as the Legal Heirs of deceased Kandi Narayana Reddy S/o Ram Reddy and said matter is posted on 20-01-2025 for your appearance. If you fail to appear on 20-01-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.
//BY ORDER OF THE HON'BLE COURT//
P.MAHIPAL REDDY
ADVOCATE: Choutuppal

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా కే యాదయ్య తండ్రి యల్లయ్య (73) తేదీ: 17-12-2024న. సూర్యాపేట బస్టాండ్ నుండి బాలాజీనగర్ ఇంటి కి వెళ్తుండగా స్కూటర్ పై వెళ్ళుతుండగా నా యొక్క బ్యాగ్ జారీ పోయినది. బ్యాగులో లో ఉన్న సర్టిఫికెట్స్ నా యొక్క ఐడి కార్డ్స్ మెడికల్ రిపోర్ట్స్ ప్లాట్ కి సంబంధించిన డాక్యుమెంట్స్ పోయన్నాయి 2577/1988SRO.UPPal ప్లాట్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ ఒరిజినల్ డాక్యుమెంట్స్ సర్టిఫికెట్స్ పోయినవి కనుక దొరికిన వారు 99885804301 అందించగలరు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ సూర్యాపేట కోర్టు సందు
E.P.No. 3 OF 2023
in
O.S.No. 125 OF 2014

బిట్వీన్:
చెన్నబోయిన యాదగిరి .....డిక్రి హోల్డర్
మరియు
గడిపె అనసూర్య (since Deceased) మరియు ఇతరులు .....జడ్జ్‌మెంట్ డిబిటార్స్

To,
1. గడిపె నర్సింహ తండ్రి: రాములు, వయస్సు: 46 సం॥లు, వృత్తి: వ్యాపారం (JDR-1)
2. గడిపె కీర్తన తండ్రి: నర్సింహ, వయస్సు: 20 సం॥లు, వృత్తి: విద్యార్థిని (JDR-2)
3. గడిపె శిరిష తండ్రి: నర్సింహ, వయస్సు: 12 సం॥లు వృత్తి: విద్యార్థిని(JDR-3)
(JDR No.3 is being minor reprasented by her father Gadipe Narsimha S/o: Ramulu) అందరి నివాసం: H.No.1-9-61/92/1, మారుతి స్కూల్ వెనుక, బలరాంతండ, సూర్యాపేట పట్టణం మరియు జిల్లా

నోటీసు
పైన తెలిపిన డిక్రి హోల్డర్ తనకు రావలసిన బాకి రాబట్టుకొను నిమిత్తం మీ పై వేసిన దావా లో డిక్రి పొందినందున డిక్రి ప్రకారంగా పైన తెలిపిన E.P కేసు వేసినందున అట్టి కేసు వాయిదా తేది: 08-01-2025 న పై కోర్టు నందు మీ హాజరు కొరకు కలదు. కావున ఆరోజు మీరు స్వయంగ కాని లేదా వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేని పక్షంలో కేసు మీ పరోక్షంలో తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
సీనపల్లి సోమేశ్వర్, BA,LL.B.,
అడ్వకేట్
H.No. 2-1-78, కస్తూరి బజార్
సూర్యాపేట టౌన్ మరియు జిల్లా

సూర్యాపేట
తేది: 21-12-2024

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SURYAPET
O.S.NO.46 OF 2017

Between:-
Singa DamodharaRaju .....*Plaintiff*
AND
Boyapally Somanna & others
.....*Defendant*

To,
Boyapally Vijaya W/o: Somanna Age:46 Years, Occ: House wife, R/o: thatipamula village Thirumala giri Mandal, Suryapet Dist.
(Defendant no 4)

NOTICE
Please take notice that the above named plaintiff filed suit for declaration of titile and perpetual injuction against you and others .the above suit (OS .No.46/2017) stands posted on 31/012/2024for your appearance either in person or through your advocate at 10.30 AM., if you fail to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decide exparty.
//**BY THE ORDERS OF THE COURT**//
SUNKARABOINA RAJU
Advocate, Suryapet.
Cell:9848259281

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SURYAPET
IA.NO.343 OF 2024
IN
O.S.NO.15 OF 2015

Between:-
Nakirekanti Vidya Sagar & Another
.....*Petitioner/plaintiff*
AND
Madavarapu Satyanarayana(since deceased) & others
.....*Respondent/Defendant*

To,
Madavarapu Shiva Krishna S/o: Late Satyanarayana, Age:44 Years, Occ: Business, R/o. H.No.3-124, Kodad Town & Mandal, Suryapet Dist.
(Respondant no 4)

NOTICE
Please take notice that the above named petitioner/plaintiff filed final decree petition against you and others .the above IANo.343/2024 stands posted on 02/01/2025 for your appearance either in person or through your advocate at 10.30 AM., if you fail to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decide exparty.
//**BY THE ORDERS OF THE COURT**//
SUNKARABOINA RAJU
Advocate, Suryapet.
Cell:9848259281

గౌరవ మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, హుజూర్‌నగర్
O.S.No. 505 OF 2024

Between:
పయిడిమర్రి రమాదేవి @ రంగా రమాదేవి .....వాది
మరియు
1) తహశీల్దార్-cum జాయింట్ సబ్ రిజిస్ట్రార్, గరిడేపల్లి మండలం
2) పంచాయితీ సెక్రెటరీ, గానుగబండ గ్రామపంచాయితీ
3) ఎవరికి సంబంధించితే వారు .....ప్రతివాదులు

To
1) తహశీల్దార్-cum జాయింట్ సబ్ రిజిస్ట్రార్, గరిడేపల్లి మండలం
2) పంచాయితీ సెక్రెటరీ, గానుగబండ గ్రామపంచాయితీ
3) ఎవరికి సంబంధించితే వారు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గౌరవ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, హుజూర్‌నగర్ నందు పయిడిమర్రి రమాదేవి @ రంగా రమాదేవి, భర్త: నారాయణ రావు, నివాసం: కోటిరెడ్డి గారి వీధి, కోదాడ టౌన్ మరియు మండలం, సూర్యాపేట జిల్లా గారికి పేరూరి సత్యనారాయణ గారు తేది: 17-07-2024 న వీలునామ వ్రాసి ఉన్నారు. ఆ తర్వాత పేరూరి సత్యనారాయణ గారు తేది: 20-10-2024 న చనిపోయినారు. సదరు వీలునామా ప్రకారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భూమి సర్వే నెం.219/1/1 లో ఎ.1.1980 గుంట, సర్వే నెం.247/2/22 లో ఎ.0.320 గుంట, సర్వే నెం.274/2/2 లో ఎ.0.280 గుంట, సర్వే నెం.297/A లో ఎ.0.1920 గుంట, సర్వే నెం.297/6/1 లో ఎ.0.1920 గుంట, సర్వే నెం.298/A లో ఎ.0.08 గుంట, సర్వే నెం.298/7/1 లో ఎ.0.0040 గుంట, సర్వే నెం.298/9/2/1 లో ఎ.0.0380 గుంట, సర్వే నెం.298/2/1/1 లో ఎ.0.080 గుంట, సర్వే నెం.298/3 లో ఎ.1.1080 గుంట మరియు ఆర్‌సిసి ఇంటి నెం.3-337 లో 260 చదరపు గజాలు మరియు ఇంటి నెం. 1-95 లో 44 చదరపు గజాల విస్తీర్ణంలో కట్టబడి ఉన్న రెండు దుకాణాలు పేరూరి సత్యనారాయణ గారి మరణానంతరం నా క్లయింట్ అయిన పయిడిమర్రి రమాదేవి @ రంగా రమాదేవి గారికి సంక్రమించినవి. దానికి హక్కుదారుగా పయిడిమర్రి రమాదేవి @ రంగా రమాదేవి గారు ఈ దావా నెం.O.S.No. 505 OF 2024 వేసి ఉన్నారు. మీకు సదరు దావా పై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో కోర్టు ఉత్తర్వుల మేరకు మీరు తేది: 20-01-2025 న ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు ఉన్నచో తెలియజేయగలరు. లేని యెడల కోర్టు వారు తగు నిర్ణయం తీసుకోగలరు.

ఇట్లు
వేజెళ్ళ రంగారావు,
రామినేని వెంకటేష్
న్యాయవాదులు
హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా
సెల్: 9848232172

ఏపీజీవీబీ బ్యాంకు సేవలు నాలుగు రోజులు నిలిపివేత

నవతెలంగాణ-నాంపల్లి

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని నాంపల్లి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ ద్వారా జారీ చేసిన లేఖ ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తమ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య 01.01.2025 నుండి విభజించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరుకు చెందిన 493 శాఖలు తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం అవుతున్నాయని విభజన ప్రక్రియలో సాంకేతిక సమస్యల వల్ల ఈనెల 28 తేదీ నుండి నుండి 31 తేదీ వరకు బ్యాంకింగ్ సేవలు (యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవు కాబట్టి తాత్కాలిక అంతరాయం ఉంటుందనే దృష్ట్యా బ్యాంకు వినియోగదారులు ముందుగానే లావాదేవీలను ప్రణాళిక చేసుకోవాలని కోరారు. బ్యాంక్ శాఖలు ఇప్పటివరకు ఉన్న స్థానాల్లోనే కొనసాగుతాయని, ఖాతాదారుల ఖాతా నంబర్లు మారవని తెలియజేశారు. ఏపీజీవీబీ యూపీఐ ని డీ-రిజిస్టర్ చేసి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతో మళ్లీ యూపీఐ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అలాగే వి -మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ అన్ఇన్స్టాల్ చేసి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ను ఇన్స్టాల్ చేసుకోవాలని, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వినియోగదారులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలకు నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లలిత కరస్పాండెంట్ సిస్టర్ మతినా లతో కలసి కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సంపత్ గౌడ్ మాట్లాడుతూ శాంతి సర్వభౌమత్వానికికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అని విద్యార్థులందరు కలిసి ఉండాలని అన్నారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని ఆయన కోరారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పశువులపాక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్యాలు, సరదా ఆటల పోటీలు నాటికలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు శివకుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని డివైన్ మెర్సీ పాఠశాలలో ముందస్తు సెమీక్రిస్మస్ సందడి శనివారం వేడుకలా నిర్వహించారు.ముందుగా చీఫ్ ముఖ్య అథిదులురెవరెండ్ఫాదర్ జయరాజ్,బల్తాజర్,ప్రిన్సిపాల్ రెవరెండ్ ఆంథోనియర్,కేక కట్ చేసి జీసస్ బోధనలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక, కంఠస్త వ్యాఖ్యలు, అభినయ నృత్యాలు, శాంతా క్లాస్ ప్రదర్శన అందర్నీ విశేషంగా ఆకర్షించాయి. విద్యార్థులకు పాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ క్రిస్మస్ అంటూ చిన్నారులు వేషదారణ, క్రిస్మస్ పాటల అందరిని అలరించాయి.

మూఢనమ్మకాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి




మూఢనమ్మకాలపై గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని. మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో మంత్రాల నెపంతో దాడి జరిగిన బిక్కంటి పుల్లమ్మ కుటుంబ సభ్యులను మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో శనివారం నిజ నిర్ధారణకు బాధిత కుటుంబాన్ని కలిశారు. బాధితులు మానవహక్కుల వేదిక వారితో మంత్రాల నెపంతో మాపై హత్య ప్రయత్నం జరిగిందని గ్రామంలో ఉన్న ప్రజలు మమ్మల్ని చులకన భావంతో చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది వారి స్వార్థం కోసం ప్రజలను మూఢనమ్మకాలతో భయభ్రాంతులకు గురి చేసి గ్రామాలలో దాడులు జరగడానికి కారణం అవుతున్నారని పరిశీలనలో తెలిందన్నారు. మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నార్కట్ పల్లి ఎస్సై కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురువయ్య, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శి సిహెచ్ కాశీరాం, గడ్డం వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి బీమా యోజనతో భరోసా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజనతో ప్రతి కుటుంబానికి భరోసా కల్పించబడుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (అలేర్ బ్రాంచ్) మేనేజర్ రామకృష్ణ అన్నారు. మండలంలోని మంతపురి గ్రామంలో, గ్రామీణ వికాస్ బ్యాంకులో రూ.436లతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సురెన్స్ పాలసీ చేయించుకున్న, గుల్లపల్లి కావ్య శ్రీనివాస్‌కి రెండు లక్షల రూపాయల విలువైన చెక్కును అందజేశారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రాధాన్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర రాజేశ్వరి, వి.వికే సునీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదవాడి సొంత ఇంటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-చివ్వెంల

పేదవాడి సొంత ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఇంటింటి ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ఉన్న ఇల్లులు పీకేసిన ఘనత టిఆర్ఎస్‌దని కాంగ్రెస్ ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ. ఐదు లక్షలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు .సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను సూచించారు. సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులకు సరైన ఆధారాలు అందించి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సహస్, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు సుంకరి ఉపేందర్ ,ఐతరాజు రామ్మల్లు, పుల్లయ్య, రమేష్, అంజయ్య ,శ్రీను, బాబు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఎడమ కాలువ పనులు 25లోపు మొదలు పెట్టాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లేముల ఎడమ కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ కాలువ వెళ్లే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబందించిన పాసుబుక్కులు, ఇతర ధ్రువపత్రాలు, అక్విటేన్స్ లను సేకరించి ఈనెల 25లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విఠలేశ్వర్, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కేతపల్లి



మూసీ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం సాయంత్రం కేతేపల్లి మండలంలోని మూసీ ఆయకట్టుకు కుడి కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు 2 పంటలకు నీరు అందిస్తామని అన్నారు.స్వయంగా రైతు కుటుంబ వచ్చిన వ్యక్తి మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు.నీటి విడుదల ఆవశ్యకత దృష్ట్యా అసెంబ్లీ నుండీ నేరుగా ఇక్కడికే వచ్చామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఇచ్చి రైతుల పట్ల మా ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని చెప్పారు..గడిచిన 10 ఏండ్లలో నల్గొండ జిల్లా ఇరిగేషన్‌ను నిర్లక్ష్యం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు నీతులు చెప్పేది వాళ్లే,, అని విమర్శించారు.పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నిధులు తీసుకువచ్చాం త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల మూసి ప్రాజెక్ట్ డి ఈ చంద్రశేఖర్ ఏఈలు ఉదయ్ కుమార్ మమత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జసుందర్ పసునూరి ఇందిరా నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ లతీపు భయ్యా ముత్తయ్య కాంగ్రెస్ నాయకులు జతంగి వెంకన్న నర్సయ్య యాదవ్ గుత్తా మాధవరెడ్డి పి దయాకర్ రెడ్డి కందుల మోహన్ కుమార్ మందడి వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ నాయకులు ఆలూరు కాంగ్రెస్ నాయకులు రైతు ప్రతిని ధులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యల పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ మండలం అప్పాజీపేటలో శనివారం ప్రజా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరగాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంస్కృతి రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనన్నారు. గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు కల్పించి సమానత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్‌ను ప్రజలు దైవంగా భావిస్తున్నారన్నారు. అలాంటి మహనీయుని పట్ల అమీత్‌షా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్తయ్య, తవిటి మహేందర్, కట్ట వెంకన్న, కల్లూరి శ్రీశైలం, నడిగోటి గోపాల్, గుడుగుంట్ల నరసింహ, పెద్దవోని ఆంజనేయులు, ఓరుగంటి రాజేష్, పెదవుని సైదులు, కట్టా రామచంద్రయ్య, ఓర్సు వెంకన్న, మాసయ్య కల్లూరి యాదగిరి, ఒంటిపాక పవన్, పోలే సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ విద్య,వైజ్ఞానిక మహాసభల పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-కట్టంగూర్

ఈనెల 28 ,29, 30 తేదీలలో జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభల సంబంధించి పోస్టర్‌ను ఎంఈఓ అంబటి అంజయ్య ఐటిపాముల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బద్రి నారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పుట్ట రాములు, దేశపాక కృష్ణ,ఉపాధ్యక్షురాలు కనకదుర్గ, సీనియర్‌నాయకులు యన్. రాజశేఖర్‌రెడ్డి, జె.మీనయ్య, నామ వెంకటేశ్వర్లు, సౌజన్య, మంగ పాల్గొన్నారు.

మర్రిగూడ :మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి.సబితతో కలిసి సంఘం మండల అధ్యక్షులు నాగారం శ్రీనివాసరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్,పి. స్వప్న, స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ బి. శ్రీనివాస్,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్ వెంకటయ్య, పి శ్రీనివాస్, లింగస్వామి, విజయ, అనురాధ, కోమలి, దోరతి, నాగమనీషా,భవాని, కర్ణాకర్ రెడ్డి, సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు

కేతపల్లి : నల్లగొండలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం కేతేపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మధు, పుణ్యమూర్తి జయసాగర్ పిలుపునిచ్చారు. శనివారము కేతపల్లి మండలం లోని వివిధ పాఠశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ఉపాధ్యక్షులు బి. శ్యామయ్య, నాయకులు వి.శ్రీనివాసులు, జి శంకరయ్య, రామకృష్ణ,కే.సైదులు, లక్ష్మీనారాయణ, ఎస్.కే.సైదులు, డి.నర్సయ్య, పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ఈనెల 25వ తేదీన నల్లగొండ పట్టణంలో జరిగే సుశ్రుత గ్రామీణ వైద్యుల 18వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలకూరి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో వార్షికోత్సవ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు జిల్లా మంత్రి ,ఎమ్మెల్యే అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు బి. దేవయ్య, పెరిక నాగరాజు, జె నరసింహ గౌడ్, సిహెచ్ .యాదగిరి గౌడ్, మండల అధ్యక్షులు జెట్ట మోని యాదయ్య, ఉట్కూరు వేమన్ రెడ్డి, ఏరుకొండ రాము, సాల్ రెడ్డి, గిరి వెంకటయ్య గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ- నాంపల్లి

ధ్యానం తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నాంపల్లి మండల విద్యాధికారి, పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మల్లికార్జున రావు ఉన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి విద్యార్థులకు ఒక గంట పాటు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం...వట్టి ఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన షేక్ రియాజ్ తండ్రి బాలసాహెబ్ వయస్సు (28) ఈ నెల 19న సాయంత్రం 7గంటల సమయంలో సూర్యాపేట నుండి వస్తుండగా మార్గ మధ్యలో గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్దకు వచ్చే సరికి ఎదురుగా అదే గ్రామానికి చెందిన అప్సర్ అతను తన మోటార్ సైకిల్ నడుపుకుంటూ వచ్చి టక్కరు ఇచ్చాడు. ప్రమాదంలో రియాజ్ కు బలమైన గాయాలు కాగా ఖమ్మంలో ఓ ప్రయివేటు హస్పిటల్ యందు చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతదేహాన్ని సూర్యపేట్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన అప్సర్ పై కేసు నమోదు చేయాలని మృతుడు తండ్రి బాలాసాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్వర్ వెల్లడించారు.

మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. శనివారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలో దివిస్ యాజమాన్యం ఆధ్వర్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ జి.శ్రీకాంత్ మెగాహెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు.హెల్త్ చెకప్‌లు నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ జయంత్, సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.